

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం | 27 ఏప్రిల్ 2025 | పేజీలు 9


## జిల్లా వ్యాప్తంగా ఉన్న కేసులపై ఎస్పీ

# నేర సమీక్ష



**జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రేవ్ కేసులపై పోలీసుస్టేషన్ల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** గ్రేవ్ కేసులు ఆలస్యం అవడానికి గల కారణాలపై వివరణ అడిగారు. గ్రేవ్ కేసు విచారణ వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా నేరస్తులను పట్టుకొవాలన్నారు. సంవత్సరాల తరపడి గ్రేవ్ కేసులు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి. టెక్నికల్‌గా ఏమైన సమస్యలుంటే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. అవసరమైతే ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి కేసును ఛేదించాలని ఆదేశించారు. ఈ సారి వచ్చే క్రైం మీటింగ్‌లో గ్రేవ్ కేసులను తగ్గించే విధంగా ఉండలని ఆదేశించారు.

**మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

మిస్సింగ్ కేసులలో సంబధించిన వారితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకొవాలన్నారు. మిస్సింగ్ అయిన అత్యంత సన్నిహితులను, పక్కింటి వారిని, బంధువులను విచారించడం వల్లన వాళ్ళను పూర్తి స్థాయిలో సమాచారం వస్తుందని ఇబ్బందికి సూచించారు..కేసులకు సంబంధించిన ఫైల్స్‌ను సిబ్బంది వద్ద నుండి తీసుకుని పరిశీలించి, సూచనలు చేశారు.. ఎప్పటికప్పుడు ఇన్వెస్టిగేషన్ చేసి అప్‌డేట్ చెయ్యాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసుల పురోగతికి సంబంధించి ప్రతి రోజు ఒక గంట సమయం కేటాయించి విచారణ వేగవంతం చేయాలన్నారు. మిస్సింగ్ కేసులకు సంబంధించి కేసులను చేయించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ మధ్యకాలంలో రిపోర్ట్ ఐన కేసులు ను విచారించి, వీలైంత త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి. మన సిబ్బంది చేసేపనిలో క్వాలిటీగా చెయ్యండి. ప్రతి ఒక్కరికి జవాబు దారి తనంతో పనిచేయాలి..

**హౌస్ బ్రేకింగ్ కేసులు.. ప్రాపర్టీస్ రికవరీ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టండి...** 2021 సంవత్సరం నుండి హౌస్ బ్రేకింగ్ కేసులపై సమీక్ష చేశారు. ఇళ్ళలో దొంగతనాలపై దృష్టి పెట్టడంతో పాటు జైలు నుండి విడుదల అయిన నేరస్థుల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టండి. గూడూరు, నాయుడుపేట, పుత్తూరులలో

మిగతా 8లో

## జిల్లాలో ఎక్కడ నీటి ఎద్దడి లేకుండా చూడాలి

**పబ్లిక్ ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్**




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

జిల్లాలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని, సమస్య ఉన్న చోట నీటి ట్యాంకర్లను అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో తాగునీరు, సాలిడ్ వేస్ట్ లిక్విడ్ మేనేజ్మెంట్ పై మున్సిపల్ కమిషనర్లతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉష్ణోగ్రతలు తీవ్రతగా ఉన్నాయని, ఎక్కడ కూడా నీటి సమస్య లేకుండా చూడాలని తెలిపారు. నీటిసమస్య ఉన్న ప్రదేశాలలో టాంకర్ల ద్వారా సరఫరా చేయాలన్నారు. ఘన పదార్థాల సేకరణ తర్వాత శుద్ధి చేయడం ప్రధాన అంశమన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా డంపింగ్ అనేది ఉండరాదన్నారు. ఈ వ్యర్థ పదార్థాల డంపింగ్ సంబంధించిన స్థల కేటాయింపుపై తహసీల్దారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. మున్సిపల్ అధికారులు వ్యర్థాల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. పబ్లిక్ ప్రదేశాలలో తప్పకుండా చలివేంద్రాలు ఉండేలా ఏర్పాట్లపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు, సూళ్లూరుపేట, నాయుడుపేట వెంకటగిరి, శ్రీకాళహస్తి, మున్సిపల్ కమిషనర్‌లు వెంకటేశ్వర్లు, చిన్నయ్య, పజుల్లా, వెంకట్రామిరెడ్డి, గిరి కుమార్, ఈ ఈ పబ్లిక్ హెల్త్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## మా బిడ్డ మరణానికి కారకులైన

## ఆసుపత్రి డాక్టర్లు, యాజమాన్యంపై చర్యలు తీసుకోండి

**రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన శ్రీదుర్గ తండ్రి మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పి.షణ్ముగం**



**చిత్తూరు, మేజర్‌న్యూస్:** తన బిడ్డ శ్రీదుర్గా మరణానికి ప్రధాన కారకులైన అపోలో వైద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దుర్గ తండ్రి టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ టిడిపి రాష్ట్ర నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేత షణ్ముగం శనివారం రాత్రి టూటౌన్ పోలీస్ స్టేషనలో ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ తలలో తీవ్రమైన గాయం వల్లే శ్రీదుర్గ మరణించిందని పోస్టుమార్టం రిపోర్టులో వెల్లడైందన్నారు. ఈ మేరకు ఈరోజు పోస్టుమార్టం నివేదికను ప్రభుత్వ డాక్టర్లు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ప్రమాదం జరిగిన వెంటనే ఆసుపత్రికి తన బిడ్డను తీసుకువచ్చినప్పుడు అన్ని చికిత్సలను చేసిన అపోలో వైద్యులుఅన్ని బాగుంది మీరు ఇంటికి వెళ్లవచ్చు చెప్పడం జరిగిందని అలాగే హెడ్ ఇంజురీ లేదని కూడా తెలిపారన్నారు. వారి మాటలను నమ్మకుండా నా కుటుంబ సభ్యులు సిటీ స్కాన్ చెయ్యాలని బ్రతిమిలాడిన సిటీస్కాన్ తీయకుండా, అబ్జర్వేషన్‌లో ఉంచకుండా డిశ్చార్జ్ చేశారని అన్నారు. ఎలాంటి హెడ్ ఇంజనీర్ లేదన్న అదే డాక్టర్లు పోస్టుమార్టం

మిగతా 2లో

## అడవి నుండి

## గజరాజులు గ్రామాల వైపు

**గాను పెంట ధనుజువారిపల్లె గ్రామాలు, చుట్టుపక్క రిజర్వ్‌డ్ ఫారెస్ట్ ప్రాంతాలలో ఏనుగుల బీభత్సం**

**పట్టు, బొప్పాయి, అరటి, కొబ్బరి రైతులకు నష్టం**

**చెరువులో స్నానాలు చేసి తిరిగి అడవిలోకి గజరాజులు**

**బాధిత రైతుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది**

**పాకాల, మేజర్‌న్యూస్:** గజరాజులు అడవి నుండి గ్రామాల వైపు పరుగులు తీస్తున్నాయి. ఎండ వేడిమిని తట్టుకోలేక చెరువుల్లో స్థానాలు చేసి తిరిగి అడవిలోకి వెళ్లే ప్రయత్నంలో చుట్టుపక్క ప్రాంతాల్లోని రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. పాకాల మండలంలోని గానుగపెంట పంచాయతీ పరిధిలో గానుగు పెంట, ధనుజ వారి పల్లి చుట్టు పక్క రిజర్వుడు ప్రాంతాల్లో శనివారం రాత్రి ఒంటి గంట ప్రాంతంలో నుండి ఉదయం 10 గంటల వరకు ఏనుగులు గుంపులు గుంపులుగా గ్రామాల వైపు వచ్చాయి. దీంతో గానుగుపెంట ధనుజువారి పల్లి, చుట్టుపక్కల రిజర్వ్‌డ్ ప్రాంతాల్లోని రైతులు పండించిన పట్టు, కొబ్బరి, అరటి చెట్లు, మామిడి చెట్లు, చివరికి పశుగ్రాసాన్ని పండించిన రైతుల భూముల్లో యదేచ్చగా పరుగులు తీస్తూ ఆయా పంటలను తీవ్రస్థాయిలో తొక్కిపడేశాయి. దీంతో రైతులు వారి కుటుంబ సభ్యులు భయ భ్రాంతులకు గురయ్యారు. రాత్రిలో అడవుల నుండి వచ్చిన గజరాజులు ఉదయం అంతా పొలాల్లో తిరుగుతూ ఉంటే చుట్టుపక్క ప్రాంతాల్లోని ప్రజలు రైతులు ఏనుగులు పంట పొలాల్లో పడ్డాయని తెలియగానే అటువైపు వెళ్లడానికి కూడా సాహసించడం లేదు. గజరాజులు హాయిగా రిజర్వ్‌డ్ ఫారెస్ట్ లోని చెరువులో

మిగతా 8లో



## మా బిడ్డ మరణానికి కారకులైన ఆసుపత్రి డాక్టర్లు, యాజమాన్యంపై చర్యలు తీసుకోండి

(మొదటిపేజీ తరువాయి)

రిపోర్ట్‌లో హెడ్ ఇంజురీ వల్లనే చనిపోయింది. అని పోస్టుమార్టం రిపోర్టు ఇచ్చారంటే దీనికి కారణం అపోలో యాజమాన్యం డాక్టర్లు అని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని చిత్తూరు డిమాండ్ చేశారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తన బిడ్డ చావుకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలను తీసుకోవాలని లేనిపక్షంలో న్యాయపంమైన పోరాటానికి తాను సిద్ధమవుతానన్నారు. ఆయన వెంట హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు సైతం పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ శాంతియుత ర్యాలీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** భారత దేశంలోని పహల్గామ్‌లో జరిగినటువంటి ఉగ్రదాడికి నిరసనగా కుప్పం మండలం చందం పంచాయితీ పరిధిలో ప్రజలు స్వచ్ఛందంగా శాంతి యుత ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా చందం, చందం హరిజన వాడ, కొత్తఇండ్లు గ్రామాలకు చెందిన ప్రజలు యువత నల్లబ్యాడ్జీలు ధరించి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిరసిస్తూ పంచాయతీ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉగ్రవాదులు వారి పేర్లు, మతాన్ని అడిగిన తర్వాత వారిని కాల్చి చంపడం వారి మతోన్మాదాన్ని వ్యక్తపరుస్తోందన్నారు. ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని, దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా కొవ్వొత్తులు చేతబట్టి మానవహారాన్ని నిర్వహించి, ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మ శాంతిని కోరుకుంటూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.



## విన్నమాల జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలోని విన్నమాల జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలాజీ నగరకు చెందిన నవ్య అనే యువతికి గాయాలయ్యాయి. నవ్య స్కూటీపై జాతీయ రహదారి వద్ద నెల్లూరు వైపు నుంచి చెన్నై వైపు వెళ్తున్న కంటైనర్ లారీ లోని ఛానల్‌లు భవ్య తలకు తగలడంతో గాయాలు పాలయింది. గాయపడిన నవ్యాను 108వాహనంలో నాయుడు పేట ప్రభుత్వాసులకి తరలించి చికిత్సలు అందించారు. ప్రథమ చికిత్సల అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించారు.



## ఘనంగా వేదం మొబైల్స్ వార్షికోత్సవం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని వేదం మొబైల్స్ 24 వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత జేబీ.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వేదం మొబైల్స్ అధినేత ఆముదాల ప్రభాకర్ మాట్లాడుతూ 24వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ఆఫర్లను కస్టమర్ల కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆఫర్లతో పాటు ప్రత్యేక రాయితీలు, గిఫ్ట్ కూడా మా షో రూమ్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. మా 24 సంవత్సరాలలో వేదం మొబైల్స్ ఉన్నతకి తోడ్పడిన కస్టమర్ల అందరికీ, నిబద్ధతతో పనిచేసిన ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.



## బావిలో పడ్డ ఆవును కాపాడిన ఫైర్ సిబ్బంది

**పుంగనూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని భీమగాని పల్లి పంచాయతీ రాంపల్లి గ్రామం నందు కోల్డ్ స్టోరేజ్ లోపల బావి నందు గట్టుపైన ఆవు మేతమేస్తూ శనివారం ప్రమాదవశాత్తు బావిలో పడిపోయినది సమాచారం అందుకున్న ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తమ సిబ్బందితో కలిసి హుటాహుటిన ప్రమాద స్థలాన్ని చేరుకుని గ్రామస్తుల సహకారంతో తాళ్ల సాయంతో సురక్షితంగా బావిలో నుండి ఆవును బయటకు తీసుకొచ్చారు ఈ విషయంపై ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ ఆవు విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందన్నారు ప్రాణాలతో ఆవును బయటకు తీసుకొచ్చి నందుకు గ్రామస్తులు ఫైర్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం వి.కేశవ ఎం. ఆనంద పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శికి డాక్టరేట్ పట్టా

**నగరి మేజర్‌న్యూస్:**పట్టణంలోని పెరుమాళ్ గుడివీధికి చెందిన పుత్తూరు మండలం, పరమేశ్వరమంగలం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా సేవలందిస్తున్న జి.తేజేశ్వి, కుప్పంలోని ద్రావిడియన్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందారు. కంప్యూటర్ సైన్స్ విభాగంలో "లోడ్ బ్యాలెన్సింగ్ ఇన్ క్లౌడ్ కంప్యూటింగ్ యూసింగ్ హైబ్రిడ్ అప్రోచ్" అనే అంశంపై విశేష పరిశోధనలు నిర్వహించి డాక్టరేట్ అందుకున్నారు. తన పరిశోధన ప్రయాణంలో ఆయన 15 అంతర్జాతీయ, జాతీయ జర్నల్స్‌లో వ్యాసాలు ప్రచురించగా, 34 సదస్సుల్లో పాల్గొన్నారు.



## పోలేరమ్మ జాతరను విజయవంతం చేయండి : ఎమ్మెల్యే విజయశ్రీ





**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట నడిబొడ్డులో వెలసి ఉన్న గ్రామదేవత శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవాన్ని ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. శనివారం రాత్రి దేవదాయశాఖ కార్యనిర్వహణాధికారి రవికృష్ణ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, జాతర కమిటీ సభ్యులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయశ్రీ జాతర మహోత్సవానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ గతంలో కంటే ఈ ఏడాది పోలేరమ్మ జాతర మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే జాతర నిర్వహణకు సంబంధించి 9మందితో కమిటీని ఏర్పాటు చేశామన్నారు. కమిటీ సభ్యులతో పాటు అధికారులు, నాయకుల సమన్వయంగా జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు కృషిచేయాలన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు చోటు చేసుకోకుండా అవసరమైన పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గ తొలి మహిళా ఎమ్మెల్యేగా డాక్టర్ నెలవల విజయశ్రీ సారథ్యంలో గ్రామ దేవత పోలేరమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకొన్నట్లు మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈ ఏడాది పోలేరమ్మ జాతర మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ క్రమంలోనే జాతర నిర్వహణకు సంబంధించి 9 మందితో కమిటీని ఏర్పాటు చేశామన్నారు. కమిటీ సభ్యులతో పాటు అధికారులు, నాయకుల సమన్వయంగా జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు కృషిచేయాలన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు చోటు చేసుకోకుండా అవసమైన పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గత 9 ఏళ్లుగా నిలిపివేసిన హజరత్ అమీర్‌షావలీ గంధమహోత్సవాన్ని ఎమ్మెల్యే విజయశ్రీ ఆధ్వర్యంలో తిరిగి అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా జాతరను సైతం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర పైలెట్ ప్రాజెక్టుగా రాళ్ళబూదుగూరు గ్రామ పంచాయతీ

**శాంతిపురం మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం పరిధిలోని శాంతీపురం మండలంలోని అన్ని గ్రామాలను చెత్త రహిత గ్రామాలుగా తీర్చి దిద్దుటలో భాగంగా శాంతీపురం మండలములోని రాళ్ళబూదుగూరు గ్రామ పంచాయతీని పైలెక్టు ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రభుత్వము ద్వారా ఎలక్ట్రికల్ ఆటో ను చెత్తసేకరణ కోసం కేటాయించడమైనదని ఎంపీడీవో తెలిపారు. దీని ద్వారా ఇంటింటి చెత్త సేకరణ సంభందిత పనులు, త్వరగా పని పూర్తి చేయుటకు వీలు కలుగుతుంది. మొదటగా ఎలక్ట్రికల్ ఆటో సేవలను రాళ్ళబూదుగూరు గ్రామ పంచాయతీ నందు వినియోగించి ఎలక్ట్రికల్ ఆటో ఉపయోగాలను మరియు ఎవైనా మార్పులు చేయవలసివుంటేపై అధికారులకు తెలియజేయవలసి వుంది. దీని ద్వారా అన్ని గ్రామ పంచాయతీలకు ఎలక్ట్రికల్ ఆటోలను సరఫరా చేసి శాంతీపురం మండలంలోని అన్ని గ్రామాలు పరిశుభ్రమైన గ్రామాలుగా మార్పు చెందుతాయని శాంతీపురం మండల ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ పిఆర్డి రవినాయక్, పంచాయతీ కార్యదర్శి స్వాతి, స్థానిక సర్పంచు లక్ష్మీ మురుగేష్, స్థానిక ప్రజాప్రతినిధులు ఆర్ ఎస్ మణి, జయరాజు, వాజిద్, గోపి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



## వితంతు, వృద్ధాప్య పెన్షన్లుకు దరఖాస్తు చేసుకోండి

### శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఫంక్షన్స్ కు అర్హులైన వారు సంబంధిత గ్రామాల సచివాలయాలలో అప్లై చేసుకోవాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. వితంతు పెన్షన్ల మంజూరుకు ప్రభుత్వం నమోదుకు ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. నిజమైన వృద్ధులకు వితంతులకు మే నెల ఒకటో తారీకు నుంచి పెన్షన్ ఇవ్వబడుతుందని తెలిపారు. 2023 డిసెంబరు 1 నుంచి 2024 అక్టోబరు 31 మధ్య పెన్షన్లు కోల్పోయిన వారు అర్హులగా ఉంటారని తెలిపారు. అర్హురాలైన మహిళలు భర్త మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు వారి యొక్క ఆధార్ కార్డు తదితర వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో అందించాలి. ఏప్రిల్ 25 శుక్రవారం నుంచి గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ వివరాలు స్వీకరించనున్నారు. అర్హులు ఈ నెల 30 లోపు ఈ వివరాలు సమర్పిస్తే, జూన్ నుండి పింఛను సొమ్ము అందుతుంది. కావున ఈ అవకాశాన్ని అర్హులందరూ వినియోగించుకోవాల్సిందిగా కోరారు.



## చంద్రబాబు ఘరానా మోసం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందు "సూపర్ 6" హామీలతో ప్రజలను మభ్యపెట్టిన కూటమి ప్రభుత్వం, పదిమాసాలు గడిచినా ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదు. తిరుపతిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త భూమన అభినయ్ ఓ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని వివరించారు. ఈ పదినెలల్లో మీకు దక్కాల్సిన లాభం ఎంత మీరు మోసపోయిన మొత్తం ఎంత? అన్నది స్పష్టంగా ప్రజలకు తెలియజేశారు. ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడుతూ "సూపర్ 6 హామీల్లో భాగంగా మీకు తల్లికి వందనం లో భాగంగా ప్రతి పిల్లవాడికి 15,000 అందుతున్నాయా, నిరుద్యోగ భృతిగా రూ.3000 అందుతుందా, ఉచిత బస్ ప్రయాణం అమలైందా, ఇంటికి మూడు సిలిండర్లు ఇచ్చారా, అన్నదాత సహాయం పేరుతో రూ.20,000 ఇచ్చారా, మహిళ శక్తి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తున్నారా?" అంటూ ప్రశ్నించారు. ప్రతి ఇంటికీ వారు పొందాల్సిన మొత్తం సొమ్ము లెక్క వేసి, "ఇంత మొత్తాన్ని కూటమి ప్రభుత్వం మిమ్మల్ని మోసం చేసింది" అని వివరించారు. "ఎవరైనా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు వస్తే, ఈ లెక్కలు చూపించి మీ డబ్బులు ఎప్పుడు వస్తాయో నిలదీయండని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని ప్రజలందరూ తమకు ప్రభుత్వం నుంచి రావలసిన డబ్బులు లెక్కించుకోడానికి ఒక వెబ్ పేజిని కూడా ఆయన విడుదల చేశారు.



## సంస్కృతి సంప్రదాయ విద్యతో గౌరవం



**గూడూరు, మేజర్‌న్యూస్:** సంస్కృతి. సంప్రదాయాలతో కూడిన బోధన ద్వారా భవిష్యత్‌లో సమాజంలో గౌరవ మర్యాదలు అందుకుంటారని పాఠశాల కార్యదర్శి మయూరి శ్యామ్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం సంయుక్త నగర్‌లో ఉన్న శ్రీసరస్వతీ శిశు మందిరం పాఠశాలలో ఉపాధ్యాయులకు మన పాఠశాలలో విద్యా బోధనలో తీసుకురావాల్సిన మార్పులపై సమావేశంలో చర్చించారు. దేశభక్తి, భారతీయ సంస్కృతి, భారతీయ సంప్రదాయాలను, భారతీయ కళలు, యోగ, ప్రయోగాలతో విద్య బోధన సాగాలన్నారు. విద్యార్థులు భవిష్యత్‌లో సమాజంలో గౌరవం లభించాలంటే విద్యే ఒక ఆయుధం అన్నారు. దువ్వూరు యుగంధర్ మాట్లాడుతూ గురువులు అందరూ ఇష్టపడి విద్యా బుద్ధులు చిన్నప్పటి నుండి అలవాటు చేసేవిధంగా తీర్చిదిద్దాలని అందులకు ఏయే ప్రణాళికలు రూపొందించి సర్వాంగీణ వికాసం నేర్పించాలని మార్గ నిర్దేశం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు మల్లెమాల మురళి రెడ్డి ఉపాధ్యాయులు విశ్వేశ్వర రావు, ప్రధానాచార్యులు రంగనాయకులు, ఉపాధ్యాయినులకు ఈ సమావేశంలో మార్గ నిర్దేశం చేయడం జరిగింది.

## ఘనంగా వార్షిక క్రీడా దినోత్సవం

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం విద్యానగర్ ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో వార్షిక క్రీడా దినోత్సవం శనివారం కళాశాల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఘనంగా నిర్వహించారు. 2024-25వ సంవత్సరమునకు గాను కళాశాలలో వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులకు అంతర విభాగాల యందు క్రీడా పోటీలను నిర్వహించారు. అథ్లెటిక్స్ నందు 100, 200,400, 800 1500, 5000 మీటర్లు, లాంగ్ జంప్, హై జంప్, ట్రిపుల్ జంప్ అంశాలు పురుషులకు మరియు మహిళలకు నిర్వహించారు. క్రీడల యందు వాలీ బాల్, బాస్కెట్ బాల్, క్రికెట్, బాల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, హ్యాండ్ బాల్, త్రో బాల్, షటిల్ బ్యాట్మెంటన్ క్రీడలను నిర్వహించారు.




అలాగే కళాశాల ఉద్యోగులకు క్రికెట్, వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్ నిర్వహించారు. ఈ క్రీడలు సుమారుగా రెండు నెలల పాటు నిర్వహించినారు. ఈ సాయంత్రం ఈ క్రీడా పోటీల యందు విజేతలకు బహుమతులను అందజేశారు. ముఖ్య అతిథి డాక్టర్ వి.విజయ్ కుమార్ రెడ్డి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అథ్లెటిక్స్ మహిళా విభాగంలో వ్యక్తిగత ఛాంపియన్షిప్‌ను సెకండ్ ఇయర్ ఏ.ఐ, డి.ఎస్ విద్యార్థిని ఎన్.గాయత్రికి, పురుషుల విభాగంలో వ్యక్తిగత ఛాంపియన్షిప్ థర్డ్ ఇయర్ మెకానికల్ విద్యార్థి శ్రీనివాసులు రెడ్డి సాధించారు. మహిళా క్రీడా విభాగంలో, పురుషుల విభాగంలో, ఓవరాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీని ఐటి, ఎఐఎస్ విభాగం సాధించిందని కళాశాల వ్యాయామ విద్యాపకులు డాక్టర్ మల్లికార్జున రెడ్డి తెలుపగా కళాశాల సంచాలకులు డాక్టర్ వి విజయ్ కుమార్ రెడ్డి, ఐ.టి, ఏ.ఐడి.ఎస్ విభాగ అధిపతి డాక్టర్ ఏ.నారాయణరావు విద్యార్థులకు బహుమతులను బహూకరించారు.

## రామకృష్ణ మిషన్‌చే 28 నుంచి సంస్కార శిబిరం-2025

**తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్:** తిరుపతి రామకృష్ణ మిషన్ ఆశ్రమం వారిచే ఈనెల 28 నుంచి మే 18 వరకు సంస్కార శిబిరం-2025 అనే వేసవి తరగతులను నిర్వహిస్తున్నట్లు రామకృష్ణ మిషన్ ఆశ్రమం కార్యదర్శి స్వామి సుకృతానంద మహరాజ్ తెలిపారు. ఈ సంస్కార శిబిరం 5 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8.15గంటల నుంచి 12.15గంటల వరకు తరగతులు ఉంటాయని, ప్రతి రోజూ అల్పాహారం (బ్రేక్ ఫాస్ట్) అందజేయబడుతుందని, దీనికి గాను ఒకొక్కరికి రూ.1,200గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొనే విద్యార్థులు పూర్తి తెల్లటి దుస్తులు ధరించాలని అన్నారు. సంస్కార శిబిరంలో కోర్సులు యోగాసనాలు, ఆర్ట్స్, క్రాఫ్ట్స్, డ్రాయింగ్, భజనలు, సంస్కృత శ్లోకాలు, శ్రీమద్ భగవద్గీత, గార్లెండ్ మేకింగ్ మెథడ్స్, భారత/సనాతన సంస్కృతి. సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్, కర్రసాము, ఆర్చరీ, పర్సనాలిటీ డెవెలప్మెంట్ (స్వామి వివేకానంద మార్గం)లను విద్యార్థులకు బోధించనున్నట్లు తెలిపారు. మే 11న విద్యార్థి వ్రతం బాల బాలికలచే చేయిస్తారు. ప్రవేశం పరిమితంగానే ఉంటాయని, దీంతో ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికపై అడ్మిషన్లు ఉంటాయని చెప్పారు. ఈనెల 28వ తేదీన ఉదయం 10గంటలకు ప్రారంభోత్సవం కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమంలో రెడ్ సాండర్స్ టాస్క్ ఫోర్స్ డీఎస్పీ జీ.బాలిరెడ్డి, భారతీయ విద్యాభవన్ వారి శ్రీ వెంకటేశ్వర విద్యాలయం డైరెక్టర్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ రాజు పాల్గొంటారన్నారు. ఇతర వివరాలకు 94931 07001 లేదా 63601 50945 నెంబర్ల ద్వారా తెలుసుకోవచ్చునన్నారు.

## ఉరి వేసుకుని గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మారేపల్లి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో చెట్టుకి ఉరి వేసుకుని మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి పింక్ కలర్ షర్ట్‌తో ఉడివేసుకుని మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడు ఎడమ చేతిపై తులసి తెలుగులో ఒక పచ్చబొట్టు కలిగి ఉన్నాడన్నారు. జరిగిన విషయాన్ని స్థానికులు వెదురుకుప్పం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు.



## ముఖ్యమంత్రి చిత్రపటానికి మత్స్యకారుల పాలాభిషేకం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మత్స్యకారులకు వేట విరామ సమయంలో పరిహారం అందించేందుకు ముఖ్యమంత్రి నిర్ణయంపై మత్స్యకారులు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. శనివారం తమ్మిన పట్నం పంచాయతీలో గుమ్మళ్ళదిబ్బ గ్రామంలో మత్స్యకారుల ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు నాయుడు చిత్రపాటానికి పాలభిషేకం చేశారు. తీరా ప్రాంత మత్స్యకారుల ఆశాజ్యోతి గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ కృతజ్ఞతలు తెలుపారు. బాణాసంచా స్వీట్లు, పాలాభిషేకంతో హర్షద్వానాలతో మత్స్యకారులు సంతోషాన్ని తెలపడం జరిగినది. గత ప్రభుత్వంలో పదివేల రూపాయలు ఉన్నటువంటి మత్స్యకార భరోసాని తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు 20000 చేయడం జరిగిందన్నారు. ఇది మాటలు ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వాన్ని మరొక్కసారి రుజువు చేయడం జరిగిందని తెలుగుదేశం నాయకులు సతీష్ యాదవ్ పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీడీపీ తెలుగు యువత అధికార ప్రతినిధి బి.రామయ్య మత్స్యకార సీనియర్ నాయకులు మేకల వెంకయ్య తిరుపతి పార్లమెంట్ మత్స్య సెల్ కార్యనిర్వహణ కార్యదర్శికె. సుబ్రహ్మణ్యం కె.నాగూర్ బాబు ఎం.పోలయ్య, మస్తాన్, పవన్, మౌల పెద్ద సంఖ్యలో మత్స్యాకారులు పాల్గొన్నారు.



## జీఆర్‌సీసీ ఆధ్వర్యంలో సూపర్ 30 అన్వేషణ

**గూడూరు, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో మరుగున పడిపోతున్న క్రీడాకారులను వెలికి తీసే లక్ష్యంతో జిఆర్‌సిసి ఆధ్వర్యంలో సూపర్ 30 టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గూడూరు మండలం చెన్నూరుకు చెందిన ఎన్‌ఆర్‌ఐ జక్కంరెడ్డి శశాంక్ రెడ్డి సహకారంతో, జిఆర్‌సిసి డైరెక్టర్ రాంగోపాల్ పర్యవేక్షణలో "సూపర్ 30" టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 45రోజుల పాటు నిర్వహించనున్న ఈ టోర్నీలో 15సంవత్సరాల లోపు 30 మంది ప్రతిభావంతులైన క్రికెట్ ఆటగాళ్ళను ఎంపిక చేసి వారికి సీనియర్ కోచ్‌లతో 45 రోజులు ఉచిత శిక్షణ, ఉచిత క్రికెట్ కిట్లు ఇవ్వనున్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, నిరుపేద ఆటగాళ్ళను గుర్తించి వారిని ప్రోత్సహించడం తమ సూపర్ 30 యొక్క ఉద్దేశమని కార్యక్రమ నిర్వాహకులు జక్కంరెడ్డి శశాంక్ రెడ్డి మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిసిఎ జాయింట్ సెక్రటరీ మస్తానయ్య,జిఆర్‌సిసి డైరెక్టర్ రామ్ గోపాల్, అవినాష్, బెంగుళూరు కోచ్‌లు రాజీవ్, దీపక్ మల్లా, ఆటగాళ్లు, తల్లితండ్రులు, మిత్రులు పాల్గొన్నారు.




## నీట్‌లో మెరిసిన గూడూరు వాసి

**గూడూరు, మేజర్‌న్యూస్:** దేశ వ్యాప్తంగా సూపర్ స్పెషాలిటీ విభాగంలో ప్రవేశాలకు నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షలో గూడూరు వాసి డాక్టర్ పర్వత కీర్తికుమార్ సత్తా చాటారు. గూడూరు పట్టణం కర్ణాలవీధి ప్రాంతానికి చెందిన డా.పర్వత కీర్తి కుమార్ దేశ వ్యాప్తంగా సూపర్ స్పెషాలిటీ ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షలో శుక్రవారం విడుదల చేసిన ఫలితాల్లో జాతీయ స్థాయిలో 132వ ర్యాంకు సాధించాడు. ప్రస్తుతం కీర్తి కుమార్ గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. దీనితో ఆయన తల్లిదండ్రులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.



## వడ దెబ్బతో దినసరి కూలీ మృతి

**వాకాడు మేజర్‌న్యూస్:** వడ దెబ్బ తగిలి ఓ దిన సరి కూలీ మృతి చెందిన సంఘటన శనివారం మండల కేంద్రమైన వాకాడులో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు వాకాడు టెంకాయతోపు కాలనీకి చెందిన బండి మునీంద్ర (27) అనే దినసరి కూలీ రోజూలాగే కూలీ పనులు చేసుకుంటున్న సమయంలో మునీంద్ర ఎండ తీవ్రతను తట్టులేక సొమ్మసిల్లి పడిపోయారు. హుటా హుటీన వాకాడు ఆసుపత్రికి తరలించేలోపే మునీంద్ర మృతి చెందాడు. మృతుడికి భార్య సుజాత, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్దదిక్కు మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉండిపోయింది. ఉదార మనస్సుతో స్పందించిన స్వర్ణ సాగరం ట్రస్టు నిర్వాహకుడు దామా విజయ్ కుమార్ మృత ఎడి కుటుంబానికి రూ.5 వేలు నగదు సాయం అందించారు.




## సాయి విద్యానికేతన్ పాఠశాల వార్షికోత్సవం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు లోని డిఎన్‌ఆర్ కమ్యూనిటీ హాల్ నందు సాయి విద్యానికేతన్ పాఠశాల ఓజిలి బ్రాంచ్ 9వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్‌పిబివిడి విద్యా సంస్థలు, పొదలకూరు, డైరెక్టర్ నరేంద్ర రెడ్డి పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిల్లలకు దిశా నిర్దేశం చేసే విధంగా ఉపాధ్యాయులు పాఠశాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలను గారాబం చేయకూడదని, పిల్లలను చరవాణికి, టివికి దూరంగా ఉంచాలని, పిల్లలతో తల్లిదండ్రులు తరచూ మాట్లాడుతూ వారు ఏమేం చేస్తున్నారో గమనిస్తూ ఉండాలని వారితో కాలక్షేపంగా చిన్న చిన్న ఆటలు ఆడించాలని కోరారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని శివపార్వతి, శ్రీ సాయి విద్యానికేతన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రావణి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దయాకర్, పాఠశాల కార్యనిర్వాహక అధికారి శ్రీనివాసులు, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మౌలిక వసతులు కల్పించడం మన ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే నెలవల

**దొరవారిసత్రం, మేజర్ న్యూస్:** నిరుపేదలు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటికి సత్వర పరిష్కారం చూపడం జరుగుతుందని ఎమ్మెల్యే విజయ శ్రీ భరోసా ఇచ్చారు.ఆమె దొరవారిసత్రం మండల కేంద్రంలో శనివారం "క్యామెల్ " స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటుచేసిన అధికారుల సమన్వయ సమస్యల పరిష్కార సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా 30 గ్రామాల నుండి హాజరైన గిరిజనులు అనేక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.ప్రధానంగా త్రాగునీరు,ఆధార్,ఇంటి స్థలం,గృహ నిర్మాణం,స్మశానం,స్మశానాలకు దారి లేకపోవడం,ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్నా అడవి భూములకు హక్కు లేకపోవడం వంటి సమస్యలను పరిష్కరించాలని అర్జీల రూపంలో సమర్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ క్యామెల్ స్వచ్ఛంద సంస్థ నిరుపేద ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక పనిచేస్తూ,ప్రజలతో మమేకమవుతున్న క్యామెల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఎన్నుకున్న మార్గం మంచిదని సమస్త వ్యవస్థాపకులు గరిక ఈశ్వరయ్యను ప్రశంసించారు.ప్రతి అర్జీని పరిశీలిస్తూ,పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని,ఆయా శాఖల అధికారులు మీ గ్రామాల్లోకి వస్తారని తెలియజేశారు.ప్రజలకు ఏ సమస్య ఉన్న ప్రతి శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న గ్రీవెన్స్ డే లో ఫిర్యాదులు సమర్పించి పరిష్కారం పొందవచ్చు అన్నారు. క్యామెల్ సంస్థ వ్యవస్థాపకులు గరిక ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టనున్న పి-4 పథకం వివరాలు వివరించాలని కోరారు.నిరుపేద గిరిజనులు అనేక సమస్యలు ఉన్న పరిష్కరించుకోలేక,ప్రభుత్వ పథకాలు పొందలేక పోతున్నారని,ఉన్న సమస్యలను పరిష్కరించుకోలేకపోతున్నారని ఎమ్మెల్యేకి వివరించారు. అవగాహన లేని నిరక్షరాస్యులు బాల్యవివాహాలు చేయడం మానాలని, పిల్లలను విద్యావంతులను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ వేమసాని శ్రీనివాసులు నాయుడు, ఎంపీడీవో గోవర్ధన్,క్యామెల్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్స్ అంజలి ప్రియదర్శిని, సుహాసిని, 300 మంది గిరిజనులు పాల్గొన్నారు.



# రైతు సిద్దయ్య మృతి దురదృష్టకరం..

## – రూ.10 లక్షలు పరిహారం ప్రకటించిన డిప్యూటీ సీఎం.. జనసేన ఇన్చార్జ్ దేవర మనోహర్



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని, చిన్నగొట్టిగల్లు మండలం దాసరిగూడెం గ్రామానికి చెందిన ఆర్.సిద్ధయ్య(72) ఏనుగులు దాడిలో మృతి చెందడం, దురదృష్టకరమని చంద్రగిరి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ అన్నారు. శనివారం సిద్దయ్య అంత్యక్రియల్లో ఆయన పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. శుక్రవారం రాత్రి దాడి జరిగిన ఘటనా ప్రాంతాన్ని జనసేన నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సిద్దయ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.10 లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని నిర్ణయించారని దేవర మనోహర్ తెలిపారు. ఏనుగుల సంచారాన్ని, వాటి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమీప గ్రామ ప్రజలకు సమాచారాన్ని అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇటువంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. సిద్ధయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరగాలి

## – నగర కమిషనర్ నరసింహ ప్రసాద్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరంలో ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ ఖచ్చితంగా జరగాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. నగరంలో పారిశుధ్య నిర్వహణ, తడి, పొడి చెత్త సేకరణ, రవాణా, ప్లాస్టిక్ నియంత్రణ, వ్యర్థాల నిర్వహణ అంశాలపై శనివారం శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు పర్యావరణ పారిశుధ్య కార్యదర్శులు, మేస్త్రీలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ వందశాతం జరగాలన్నారు. ఇందుకోసం పక్కగా రూట్ మ్యాప్ రూపొందించి, పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వీధుల్లో ఎక్కడ చెత్త కనిపించరాదన్నారు. క్షేత్రస్థాయిలో చెత్త సేకరణ సమర్ధవంతంగా చేయడం కోసం అదనపు వాహనాలను ఏర్పాటు చేశామని, అదనపు పుష్ కార్టులు అందుబాటులోకి తెస్తామన్నారు. చెత్త సేకరణ వాహనాలు ఏ సమయంలో ఏ వీధిలోకి వస్తాయని విషయంపై.. వాహనాలు వచ్చే నిర్దేశిత సమయాన్ని సూచించేలా సూచిక బోర్డులు, సంబంధిత కార్యదర్శి, మేస్త్రీల ఫోన్ నెంబర్లతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి ఇంటి నుంచి సేకరించే వ్యర్థాలను తడి,పొడి రూపంలో సేకరించి, అలానే వాహనాల్లో డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. తడి, పొడి వ్యర్థాల నిర్వహణకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా వార్డు స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గారు హెల్త్ డిపార్ట్మెంట్ వేసిన తారు రోడ్డును కాపాడండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం గవర్నమెంట్ హాస్పిటల్ నుండి సాయిబాబా గుడికి పోయే రహదారిని కాపాడాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని శ్రీకాళహస్తి పట్టణం ప్రజలు కోరుతున్నారు. శ్రీకాళహస్తి ఎంజీఎం యాజమాన్యం అక్రమాలకు కబ్జాలకు అడ్డ అదుపు లేకుండా పోతున్నది. తొట్టంబేడు పంచాయితీ చంద్రబాబు నాయుడు ఎస్టీ కాలనీ. క్వారీలు. కషర్లు నుండి గొడ్డేరు భూములు కబ్జా వరకు తప్పుడు పద్ధతులు ద్వారా రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ భూములు దర్జాగా కబ్జా. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీ నాయకులను ప్రలోభాలకు గురిచేసి పక్కా ప్రణాళికతో ప్రభుత్వ ఆస్తులు కాజేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. కోర్టులు. ప్రభుత్వం. రాజకీయ నాయకులు. ప్రజా ప్రతినిధులను తన కులం అహంకారంతో డబ్బు మదంతో లోబర్చుకుని ప్రభుత్వ భూములతో వ్యాపారం మొదలు పెడతాడు. శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుండి సాయిబాబా గుడికి వెళ్లే మార్గం మధ్యలో గల తారు రోడ్డు దశాబ్దాలు కాలంగా అన్ని వర్గాలు ప్రజలకు వాహన దారులకు అనుకూలంగా ఉంది. ఎంజీఎం యాజమాన్యం ఆ భూములు కొనుగోలు చేయక ముందు ఈ రోడ్డు మీద వాహనదారులు రాకపోకలు కొన సాగిస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణం ప్రజలు. వందలాది మంది వాహనదారులు. ఈ రోడ్డు గుండా రాకపోకలు నిత్యం కొన సాగిస్తున్నారు. ఈ భూమి వివిధ కోర్టులలో వివాదంలో కూడా ఉన్నది. అయితే దానికి ప్రభుత్వం హెల్త్ డిపార్ట్మెంట్ నిధులతో ప్రభుత్వ అధికారులు నిధులతో తారు రోడ్డు వేశారు. ఈ రోడ్డు తమది అంటూ శ్రీకాళహస్తి ఎంజీఎం యాజమాన్యం రోడ్డును తవ్వేసి ఆ రోడ్డులో ఉన్న తారు కంకరని ప్రభుత్వ ఆసుపత్రి వెనక గోడ కింద ఉన్న ఎంజీఎం స్కూల్ కి వెళ్లే దారిలో రోడ్డు వేసు కోవడం జరిగింది. ఆ రోడ్డుకు రెండు వైపులా గేట్లు ఏర్పాటు చేసి ఈ తారు రోడ్డు. ఈ భూమి ఎంజీఎం సంస్థలకు సంబంధించిన భూమి ఎవరైనా ప్రవేశిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసు కుంటామని నోటీసులు అంటించారు. శ్రీకాళహస్తి 100 పడకలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే ఇదో చక్కని మధ్య రోడ్డు మార్గం ఈ రోడ్డుని మూసి వేస్తే ఎప్పుడైనా శ్రీకాళహస్తి పట్టణంలో ట్రాఫిక్ జామ్ అయినప్పుడు అంబులెన్స్ సర్వీసులు. ప్రమాదం కేసులు. ఈ రోడ్డు గుండా ప్రభుత్వ ఆసుపత్రికి సులభంగా చేరు కుంటాయి. ఈ రోడ్డు మార్గం ద్వారానే ప్రభుత్వ మహిళ కాలేజీ. పురుషులు కాలేజీ. పిచ్చాటూరు మార్గం. వరదయ్య పాలెం మార్గం ద్వారా వచ్చే విద్యార్థులకు అనువుగా ఉంటుంది. ఎన్డీఏ ప్రభుత్వ ప్రజాపతి నిధులు. రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ హెల్త్ డిపార్ట్మెంట్ నిధులతో ప్రభుత్వం వేసిన తారు రోడ్డును కాపాడాలని. అన్ని వర్గాలు ప్రజలకు అందు బాటులోకి తేవాలని శ్రీకాళహస్తి ప్రజలు కోరుతున్నారు. ప్రతి స్థలం దగ్గర ఎంజీఎం యాజమాన్యం వింత పోకడలు అవలంబిస్తూ ప్రతిసారి రాజకీయాన్ని తన జాగీరులా ఉపయోగించుకుంటారు. వారు చెప్పే మాట లకు చేసి పనులకు ఏమాత్రం పొంతన ఉండదు. వాస్తవాలు పరిశీలించి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని పలువురు మేధావులు కోరు తున్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు. ఎమ్మె ల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్పందించి ప్రభు త్వ రోడ్డును కాపాడాలని శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు కోరుతున్నారు.





# రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ముస్లిం మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలి

## – రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ పథకాలను మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ తెలిపారు. కార్వేటినగరం మేజర్ పంచాయతీ సంపత్ వీధిలో ప్రభుత్వ సర్ ఖాజీ కార్యాలయ ప్రారంభించారు.. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విప్ మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజక వర్గంలో కార్వేటినగరం మండలం, ఆవులకొండ గ్రామంలో ఉర్దూ షాది మహాల్ నిర్మించి ఇస్తానని తెలిపారు. ముస్లిం మైనారిటీలకు ఎటువంటి సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకు వస్తె తప్పక పరిష్కరిస్తానని చెప్పినారు. విద్య అభ్యసించడం ద్వారా కుల, మత, వర్గ, భేదాలను విస్మరించి నైతిక విలువలు పాటిస్తూ ఉత్తమ పౌరులుగా రాణించవచ్చని హిత బోధ చేశారు. ప్రభుత్వ సర్ ఖాజీగా నియమితులైన అయిన షేక్.జాఫర్ అలీ ఘనంగా సన్మానిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ చిన్నారెడ్డి ,జిల్లా వక్త్ బోర్డు ఇన్స్పెక్టర్ గౌస్ ,మండల పార్టీ అధ్యక్షుడు చెంగల రాయ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర రెడ్డి,రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి జనార్ధన రాజు, జిల్లా స్పోక్ పర్సన్ అక్కల తిరుమల నాథ్,జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వర రాజు, నియోజక వర్గం బి.సి.సెల్ అధ్యక్షులు మేళం రవి యాదవ్ ,వాసుదేవ రెడ్డి,మాజీ వైస్ ఎం.పీ.పీ.రవి కుమార్, జిల్లా మైనారిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ సందాని, మురళి, బీగాలరమేష్, కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నామలై, చెంగల రాయలు, హేమంత్ రెడ్డి, డిల్లీ రెడ్డి, సాజిద్, దస్తగీర్, సాబిర్, జిలానీ బాషా, ఇర్ఫాన్, షాజహాన్, రిస్వాన్, ఆరు మండలాల ముస్లింలు, మహిళలు పాల్గొన్నారు.






# ఎస్వీ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ ర్యాలీ

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఎస్వీ వైద్య కళాశాల నేషనల్ మెడికో ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో, డాక్టర్ రోజా రమణి సారిద్యంలో ఎస్వీ వైద్య కళాశాల యుజి, పిజి,వైద్య విద్యార్థుల చేత క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జమ్మూకశ్మీర్ రాష్ట్రంలోని పహెల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ, మృతి చెందిన వారికి నివాళిగా, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఈరోజు సాయంత్రం ఎస్ వి వైద్య కళాశాల భువన విజయం ఆడిటోరియం నందు క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.స్వచ్ఛందంగా వైద్య విద్యార్థిని, విద్యార్థులు పారామెడికల్, విద్యార్థిని విద్యార్థులు విశేష సంఖ్యలో పాల్గొని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి, తమ మద్దతును తెలియచేసారు. ఇటువంటి దాడులు ఎన్ని జరిగినా భారతదేశ ప్రజల్ని ఇంకా కలుపుతారు తప్ప విడదీయలేరు అనే సందేశం బలంగా తెలియజేస్తూ, నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల, వైద్య అధ్యాపకులు, వైద్య విద్యార్థులు, ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర్.ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.




## రీ సర్వేని సమర్ధ వంతంగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలి : ఆర్డీఓ

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట రెవిన్యూ డివిజన్ అధికారి కిరణ్మయి ఆధ్వర్యంలో రీ సర్వే పై డివిజన్ పరిధిలోని 9 మండలాల యం. ఆర్.ఓలు. డివిజన్ స్థాయి సర్వేర్లు. రెవిన్యూ ఇన్స్పెక్టర్లతో శనివారం పట్టణ ప్రాంతంలోని శ్రీ సత్య సాయి కల్యాణ మండపంలో సమిక్షసమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రతి మండలానికి సంబంధించి న సర్వేరు, అదే విధంగా గ్రామ సచివాలయ సర్వేయర్లఇప్పటి వరకు ఏ. ఏ పంచాయితీలో సర్వే చేపట్టారు. అన్నా దానిపై అడిగి తెలుసు కున్నారు. ప్రతి పంచాయితీ లో రీ సర్వే సమర్ధ వంతంగా రీ సర్వే చేయాలన్నారు. ముఖ్యంగా మొదటి పేస్ లోపైలేట్ ప్రాజెక్ట్ క్రింద తీసుకున్న 15 గ్రామాలు 2 వ పేస్ లో తీసుకున్న మరో 15 పై లేటే ప్రాజెక్ట లో చేపట్టి న అనుభవంతో రీ సర్వే ద్వార రైతులలో అవగాహన కల్పించి మార్పులు, చేర్పులు, చేయలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వే కార్య క్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసు కోవడం జరిగింద న్నారు. ఎండల తీవ్రత ను దృష్టిలో ఉంచుకొని ఉదయం పూట పనులు చేపట్టాలని అన్నారు.రీ సర్వే ని ప్రతి ఒక్కరు సమర్ధ వంతంగా చేపట్టి నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలని కోరారు. సర్వే చేపట్ట బోయె ముందు ఆయా గ్రామాలలో దండోరా వేసి రైతులతో చర్చించు కావాలని అన్నారు.

## శ్రీ దుర్గా ఆకస్మిక మృతి చాలా బాధించింది...

### - శ్రీ దుర్గ తండ్రి బీసీ నేత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు షణ్ముగం కుటుంబాన్ని పరామర్శించిన నగర కమిషనర్ నరసింహ ప్రసాద్



**చిత్తూరు, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు కార్యదర్శి , జాతీయ బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ షణ్ముగం కుమార్తె శ్రీ దుర్గా ఆకస్మిక మృతి తనను చాలా బాధించిందని చిత్తూర్ నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కమిషనర్ షణ్ముగం నివాసంలో శ్రీ దుర్గ కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. రాజకీయంగా కాకుండా అందరితో కలిసి మెలసి ఉంటూ ప్రజల సమస్యల లను తన సమస్యగా భావించి తరచు తల దృష్టికి తీసుకువచ్చి ఆ సమస్యలను పరిష్కరించేందుకు శ్రీ దుర్గా కృషి చేసేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. అలాంటి శ్రీ దుర్గ చిన్న వయసులోనే అకాల మరణం పొందడం తనను తీవ్రంగా కలచి వేసిందని ఆమె కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని వేడుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే శ్రీ దుర్గా కుటుంబ సభ్యులను ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఆర్కే శోభారాణి, నేషనల్ జనరల్ సెక్రెటరీ, రాయలసీమ జోన్ ఇంచార్జ్, చిత్తూరు జిల్లా మెడికల్ జనరల్ సెక్రెటరీ ఆనంద్ తదితరులు సైతం పరామర్శించి నివాళులర్పించారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం



**పలమనేరు, మేజర్ న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25వ తేదీన జరుగుతుంది. ఇందులో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని యూపీఎస్సీ పాతపేట, యూపీఎస్సీ కాకా తోపు నందు సబ్ యూనిట్ అధికారి జయశంకర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఇందులో మలేరియా వ్యాధి అంతం చేయాలనే నినాదంతో పట్టణంలోనే పురవీధుల గూండా ర్యాలీ నిర్వహించారు. దోమ కాటు నుండి ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని దోమ లార్వా నిల్వలు లేకుండా ఇంటి చుట్టు ప్రక్కల అలాగే సామూహిక ప్రాంతాలలో మంచినీటి నిల్వలు మురికి నీటి నిల్వలు లేకుండా ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా తీసుకుని మలేరియా వ్యాధి నిర్మూలించుటలో తన ద్వారా ప్రారంభించాలని ప్రజలకు తెలియజేశారు. దోమ కాటు చిన్నదైనను ప్రమాదము పెద్దది దోమ కాటు వలన మలేరియా చికెన్ గున్యా ఫైలేరియా డెంగు మొదలగు వ్యాధులు వచ్చి ప్రాణాంతకానికి అవకాశం ఉందన్నారు.జాగ్రత్తగా ప్రతి ఒక్కరూ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అలాగే నీతి నిలువలపై మూతలు తప్పక పెట్టాలని చలి జ్వరముతో బాధపడిన వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రక్త పరీక్షలు చేసుకోవాలన్నారు.అనంతరం పురవీధులలో ప్లే కార్డులతో ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఉషాకుమారి, అమ్ముదా, సుజాత, పార్వతి, హారతి, ఆశలు భార్గవి, రాజేశ్వరి, మంజుల, షాహినా మొదలగు వారు పాల్గొన్నారు.

## ఏనుగు దాడిలో సిద్దయ్య మృతి చెందడం బాధాకరం : ఎమ్మెల్యే పులివర్తి నాని

### సిద్దయ్య అంత్యక్రియల ఖర్చులకు స్థానిక నాయకుల ద్వారా 25 వేల రూపాయలు అందజేత

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచర్ల పంచాయతీ పరిధిలోని దాసరిగూడం కి చెందిన సిద్దయ్య ఏనుగుల దాడిలో మృతి చెందడం బాధాకరమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారు విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు. శనివారం జరిగిన సిద్దయ్య అంత్యక్రియలఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయలను స్థానిక నాయకుల ద్వారా వారి



కుటుంబ సభ్యులకు అందించారు. సిద్దయ్య కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన నష్ట పరిహారాన్ని త్వరగా వచ్చే విధంగా, చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. శేషాచల అటవీ ప్రాంతంలోని రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని,ఏనుగుల సంచారం ఉంటే, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఇలాంటి విషయాలలో అటవీశాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి, త్వరితగతిన స్పందించాలని ఆయన వారిని ఆదేశించారు.

## శ్రీఉమామహేశ్వరస్వామి ఆలయంలో కన్నుల పండుగగా మొదటి వార్షికోత్సవ పూజలు

**సత్యవేడు, మేజర్ న్యూస్:** మండలంలోని ఇరుగుళం శ్రీ ఉమాదేవిసమేత ఉమామహేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి మొదటి వార్షికోత్సవ పూజలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ పునరుద్ధరణ జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆలయ ధర్మకర్త,సత్యవేడు ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మొదటి వార్షికోత్సవ పూజలు కన్నుల పండుగ జరిగింది.ఈ నేపథ్యంలో ఆలయంలో శ్రీఉమామహేశ్వరస్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు.ఇందులో భాగంగా ప్రత్యేక రుత్వికులు బాలసాగరశర్మ,త్యాగరాజుగురుకుల్ బృందం ఆలయ ప్రాంగణంలో రెండు ప్రధాన కలశాలను ప్రతిష్టించి పూజలు జరిపారు. అనంతరం యధావిధిగా విఘ్నేశ్వర పూజ,పుణ్యావాచనం,యజమానుల గ్రామ సంకల్పం, దేవతా పూజలు,అమ్మవారికి శాంతి హెూమం,నవగ్రహ పూజలు,వేదఉపచారం వంటి పూజాక్రతులను మంగళ వాయిద్యాలు,భక్తుల హరినామ స్మరణాల మధ్య నిర్వహించడం జరిగింది.అంతకు మునుపు ప్రధాన కళాశాల వద్ద శుద్ధ జలాలతో నిండిన 108 కలస సంకువలను ప్రతిష్టించి విశేష పూజలు నిర్వహించడం పాటు హెూమం కూడా నిర్వహించారు.తదనంతరం కలస సంకు జలాలతో,సుగంధ ద్రవ్యాలతో శ్రీఉమామహేశ్వరస్వామి వారిని అభిషేకించిన తర్వాత స్వామివారిని వివిధ పుష్పాలతో అలంకరించారు.అనంతరం స్వామివారికి మహా హారతి ఇచ్చారు. ఆలయ కమిటీ అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి,సెక్రటరీ ప్రతాపరెడ్డి, ట్రెజరర్ శశికిరణ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు మొదటి వార్షికోత్సవ పూజలను పర్యవేక్షించారు. సాయంత్రం ఉత్సవ మూర్తులు ఆలయం చుట్టూ ఊరేగనున్నారు. వార్షికోత్సవ పూజలో పాల్గొన్న భక్తులందరికీ ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. మొదటి వార్షికోత్సవ పూజలను పురస్కరించుకొని ఆలయంలో అన్నదానం కార్యక్రమం జరిగింది.



## భార్య జ్ఞాపకార్థం విద్యార్థులకు స్కాలర్షిప్‌లు అందజేయడం అభినందనీయం

### -ఎస్వియు ఉపకులపతి సిహెచ్.అప్పారావు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్ వి యూనివర్సిటీలో పదవీ విరమణ చేసిన ఆచార్యులు గోవిందరాజులు తన భార్య పి ఉషారాణి జ్ఞాపకార్థం విద్యార్థులకు స్కాలర్షిప్ లను అందజే యడం అభినందనీయమని వర్సిటీ ఉపకులపతి ఆచార్య సిహెచ్. అప్పారావు అన్నారు. శనివారం వర్సిటీ లోని సెనేట్ హాల్ నందు ఏపీ పీజీ సెట్-2024లో అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థులకు, గణితం కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్ విభాగాల నుంచి పీజీ మొదటి సంవత్సరంలో ప్రతిభ కనబరి చిన విద్యార్థులకు స్కాలర్ షిప్ లను అందజేసే కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు విద్యార్థులకు ఎండోమెంట్ స్కాలర్ షిప్




లను అందజేసి అభినందించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. భూపతి నాయుడు మాట్లాడుతూ..ఏపీ పీజీ సెట్ నందు టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు 1 లక్ష 10 వేల 765 రూపాయల స్కాలర్షిప్ లను పంపిణీ చేయబడిందని ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల అత్యుత్తమ విద్యా పనితీరును గుర్తిస్తూ వారికి స్కాలర్ షిప్ లను అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నిజాయితీ కృషిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో మొదటగా కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ ఆచార్య ఎన్ చంద్ర యుడు స్వాగత ప్రసంగం చేసి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్వియు కాలేజ్ ఆఫ్ సీఎం అండ్ సిఎస్ ప్రిన్సిపాల్ ఆచార్య కే.నరసయ్య,ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ సైన్సెస్ ప్రిన్సిపాల్ ఆచార్య వి.పద్మావతి హాజరయ్యారు.

## అపోలో హాస్పిటల్లో అడ్వాన్స్ టెక్నాలజీతో గుండె వైద్య సేవలు : డాక్టర్ విజయచంద్రారెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అడ్వాన్స్ టెక్నాలజీతో అపోలో ఆసుపత్రిలో అన్ని రకాల గుండె వైద్య సేవలు అందిస్తూ,ఇంటర్నేషనల్ కార్డియాలజీ రంగంలో హార్డ్ వేర్ ఉపయోగించిన టెక్నిక్ లలో అద్భుతమైన పురోగతిని సాధించడమే కాక దీర్ఘకాలిక సక్సెస్ రేట్ ను అందించగలుగుతున్నామని చెన్నై అపోలో హాస్పిటల్స్ ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ విజయ చంద్రారెడ్డి తెలిపారు.శనివారం తిరుపతిలోని ఓ ప్రముఖ హెూటల్లో నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హృదయం అనేది నిరం తరంగా పనిచేసే కండరాల పంపు,అది అనుక్షణం పని చేస్తూ జీవితాన్ని నిలబెడుతుందన్నారు. అటువంటి గుం డెను కాపాడుకోవాల్సిన అవసరం ఎం తైనా ఉందని సూచిం చారు.ప్రస్తుత కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండెపోటుతో అనేకమంది చనిపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు.కార్డియాలజీ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,సిపిఆర్ విధానం తెలుసుకోవాలని సూచించారు.డైట్,అలవాట్లు,నో స్మోకింగ్, ఒత్తిడి, షుగరు కొలెస్ట్రాలు, రెగ్యులర్ చెకప్,వెయిట్ కంట్రోల్, ఆహారపు అలవాట్లు పాటించాలని తెలిసినప్పటికీ నిర్లక్ష్యం చేయడం వలన రోజురోజుకీ హార్ట్ ఎటాక్ లు పెరిగిపోతున్నాయన్నారు.ముఖ్యంగా యువత కండలు పెంచాలి అనే ఉద్దేశంతో అతిగా జిమ్ చేయడం కూడా చాలా




ప్రమాదకరమని, అటువంటి వారిలో ఎక్కువగా గుండెపోటుతో మరణిస్తు న్నారని హెచ్చరించారు.ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో మారుతున్న టెక్నాలజీని ప్రజలకు అందిచాలనే ఉద్దేశంతో అపోలో హాస్పిటల్లో ఎప్పటికప్పుడు అడ్వా న్సుడ్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ప్రస్తుత కాలంలో ఎన్నో అడ్వాన్స్ టెక్నాలజీలు వచ్చినప్పటికీ సరైన అవగా హన లేని కారణం చేత చివరిక్షణాలలో హాస్పిటల్స్ కు రావడం చూస్తున్నారు.అటువంటి కేసులకు కూడా ఇప్పు డు సరైన వైద్యం అందించగలమన్నారు. గుండె సమస్య ప్రారంభంలో ఉన్నప్పుడే గుర్తించగలిగితే యాంజియో, బైపాస్, స్టంట్ లాంటివి లేకుండా చికిత్స అందించవచ్చని తెలి పారు. టిఎంటి,ఎకో,ఈసీజీ లాంటివి సివియర్ డిసీజెస్ వస్తేనే కనుగొనగ లుగుతాయి, అలాకాకుండా సిటీ యాంజియో ద్వారా మైల్డ్ ప్రాబ్లమ్స్ ఉన్నప్పుడే కనుగొని వైద్యం అందించవచ్చన్నారు.ఇది రెండు నిమిషాల పరీక్ష మాత్రమే ఇందులో చాలా చిన్న బ్లాక్ లను కూడా కనిపెట్టవచ్చని తద్వారా గుండె సమస్యకు ప్రారంభంలోనే చికిత్స అందించి పూర్తిగా నయం చేయవచ్చని తెలియజేశారు.డయగ్నోసిస్ ఎర్లీ అయిందంటే దాదాపు 75 శాతం మందుల తోనే నయం చేయగలుగుతామని,25 శాతం మాత్రమే యాంజియో,సర్జరీలు అవసరం అవుతాయన్నారు.ఒకప్పటిలో సర్జరీ,బైపాస్ చేయవలసిన స్టేజిలో ఎక్కువగా స్టంట్ లాంటివి అవసరమయ్యేవి ఇప్పుడు మనకు హైలీ అడ్వాన్స్ ట్రీట్మెంట్ అందుబాటులో ఉండటం వలన షుగర్,బీపీ,కొలెస్ట్రాల ఉన్నప్పటికీ విజయవంతంగా గుండె ఆపరేషన్లు చేస్తున్నామన్నారు. అంతేకాక బైపాస్ సర్జరీల్లో చాలా అడ్వాన్స్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని అందులో చిన్న చిన్న బైపాస్ సర్జరీలు,మేజర్ బైపాస్ సర్జరీని కూడా రోబోటిక్ ద్వారా చేయగలుగుతున్నామన్నారు. అంతేకాక ప్రస్తుత కాలంలో యాంజియో ప్లాస్టిక్ ఎంతో పురోగతి సాధించింది,దీనిని అధునాతన యాంజియోప్లాస్టి, స్టంటింగ్ యొక్క స్వర్ణ యుగముగా చెప్పుకోవచ్చు అన్నారు. ఇవేకాక ఐవిఎల్ షార్ట్ థెరపీని కూడా అపోలో హాస్పిటల్ అందుబాటులోకి తీసుకు వచ్చిందని, అతి తక్కువ ఖర్చుతో అడ్వాన్స్ టెక్నాలజీని ప్రజలకు అందించేందుకు తామెప్పుడు ముందుంటామని డాక్టర్ తెలిపారు. ప్రజలు అవకాశాలను సద్వినియోగం చేసు కోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్ సీనియర్ జన రల్ మేనేజర్ డాక్టర్ నాగార్జున రెడ్డి, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తుల కోసమే రూ.27.50 లక్షలతో రెండు అంగళ్లు కొనుగోలు

**– తిరుపతి గంగమ్మ దేవస్థానం చైర్మన్ బి.యం.కె రవిచంద్రబాబు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానంనకు ఎదురుగా ఉన్న రెండు అంగళ్లు నిత్యానందం అనే వ్యక్తీ దగ్గర భక్తుల పొంగళ్ళు పెట్టుకోవడం కోసం దారికి 27 లక్షల యాభై వేల రూపాయలకు ఆస్థిని కొనుగోలు చేసినట్లు తిరుపతి గంగమ్మ దేవస్థానం చైర్మన్ బి.యం.కె రవిచంద్రబాబు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు తెలిపారు.కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నాయకులు,భక్తాదుల సహాయ సహకారాలతో భక్తుల సౌకర్యార్థం రెండు అంగళ్లను కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పేదవారు కూడా "భూ దానం"లో పాలు పంచుకోవాలన్న నిర్ణయంతో చదరపు అడుగు 7500 రూపాయలు అతి తక్కువ ధరలో అందుబాటులో ఉంచినామని తెలిపారు.కనుక భక్తులు కొనుగోలు చేసి అమ్మవారికి బహుకరించి అమ్మ ఆశీస్సులతో పొంది ..కుటుంబ సమేతంగా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని చైర్మన్ బి.ఎం.కే రవిచంద్రబాబు మరియు ట్రస్ట్ బోర్డ్ సభ్యులు తెలిపారు.

## సామూహిక అన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేడు శ్రీ విశ్వావసు నామ సంవత్సర మొదటి అమావాస్య(ఆదివారం చైత్ర అమావాస్య) కావున పితృదేవతలకు శాంతి చేకూరాలనే ఉద్దేశంతో సామూహిక అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తు న్నామని" శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్"వ్యవస్థాపక అధ్యక్షుడు లోకాచారి సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి మనసున్న దాతలు ముందుకు వచ్చి వారికి తోచిన విరాళాన్ని అందించి దైవ కృపకు అలాగే పితృదేవతల సంతృప్తికి,వారి ఆశీర్వాదానికి మీరు,మీ కుటుంబ సభ్యులు పాత్రులు కావాలని కోరుతున్నామన్నారు.ప్రతి నెల అమావాస్య రోజున తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం క్రమం తప్పకుండా గత మూడేళ్లుగా నిర్వహిస్తున్నామన్నారు.విరాళం అందజేయదలచిన వారు 9000469989 నెంబర్ కు ఫోన్ పే, లేదా గూగుల్ పే ద్వారా పంపవచ్చని, మరిన్ని వివరాలకు పై నెంబర్ను సంప్రదించాల్సిందిగా సురేష్ కోరారు.

## గ్రామ సచివాలయం తనిఖీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలం లోని చలమంగళం గ్రామ సచివాలయాన్ని ఎంపీడీవో బాలాజీ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు పట్టిక, మూమెంట్ రిజిస్టర్ లను పరిశీలించి సచివాలయ ఉద్యోగులు కార్యాలయం నుండి బయట వెడుతున్నప్పుడు ప్రతిసారి తప్పనిసరిగా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. రిజిస్టర్స్ సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆరు సంవత్సరాల లోపు వయసు ఉన్న బాల బాలికలకు తప్పనిసరిగా జనన ధ్రువీకరణ పత్రాలను ఆధార్ కార్డులను అందజేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## జిల్లా ఉపాధి కార్యాలయం నందు ఉద్యోగ మేళా

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఈ నెల 28 తేదీన ఉదయం 10 గంటలకి జిల్లా ఉపాధి కార్యాలయం, చిత్తూరు నందు ఉద్యోగ మేళా నిర్వహించ బడుతుందని,ప్రఖ్యాత కంపెనీలను ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయని జిల్లా ఉపాధి అధికారి జి. పద్మజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగమేళాలో స్పాన్ సిక్స్ ఐటీ సొల్యూషన్స్, సుప్రజిత్ ఇంజనీరింగ్, టాటా ఎలక్ట్రానిక్స్, ట్రై జెన్ టేక్ ఐటి సొల్యూషన్స్, హెూండా, ఫాక్స్ కాన్, మార్కెట్ సాఫ్ట్, డిప్లొమా, ఐటీ, ఇంటర్ మీడియట్, డిగ్రీ పూర్తి చేసి, మరియు వయసు 19 నుండి 35 సంవత్సరాల మధ్య ఉన్న ఆసక్తి గల అభ్యర్థులు తమ కరికులమ్ సర్టిఫికేట్లతో ఏప్రిల్ 28 వ తేదీ సోమవారం ఉదయం 10.00 గంటలకి జిల్లా ఉపాధి కార్యాలయం, ప్రభుత్వ ఐటి ఐ క్యాంపస్, కొంగారెడ్డిపల్లి, ఎస్టేట్, చిత్తూరులో నిర్వహించబడే, ఉద్యోగ మేళాకు హాజరుకావాలని, ఆసక్తిగల అభ్యర్థులు ఉద్యోగ మేళకు పాల్గొనాలని, మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు జిల్లా ఉపాధి కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని ఆ ప్రకటనలో తెలిపారు.

## వివాహిత ఆత్మహత్య

**శాంతిపురం మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శివాలయం వీధిలో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, రాళ్ళబూదుగూరు పోలీసులు కథం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శాంతిపురం మండలం గుంజార్లపల్లి పంచాయతీకి చెందిన టి కొత్తూరు గ్రామంలో ఉండు వాసుదేవ కుమారుడు



సుబ్రహ్మణ్యం రెండు నెలల క్రితం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన పవిత్ర పట్రా (26) ను వివాహం చేసుకున్నాడు. టీ కొత్తూరు గ్రామంలో అత్తా కోడలు పోసుకుపోవడంతో కాపురాన్ని మండల కేంద్రంలోని శివాలయం వీధిలో ఉన్న పోవద్దు ఇంటిలో కాపురం పెట్టాడు. సుబ్రహ్మణ్యం వృత్తిరీత్యా డ్రైవరు కావడంతో శుక్రవారం ఉదయం పనికి వెళ్ళాడు. రాత్రి పదిన్నర గంటలకు ఇంటికి వచ్చి తలుపుతట్టుగా పవిత్ర పట్రా ఎంతసేపటికి తలుపు తీరుకోవడంతో పోలీసులకు స్థానికులకు సమాచారం అందించాడు. పోలీసుల సమక్షంలో తలుపులను పగలగొట్టి చూడగా పవిత్రపత్ర ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. ఈ మేరకు రాళ్ళబూదుగూరు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మూగ జీవాల పాలిట ప్రాణదాతలుగా పశువైద్యులు కీలకపాత్ర

**– ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** పశు పోషకులకు మార్గదర్శకులుగా, మూగ జీవాల పాలిట ప్రాణదాతలుగా జీవ వైవిద్యంలో కీలకపాత్ర పోషించే పశువైద్యుల సేవలను గురించి ఎంత చెప్పుకున్నా తక్కువేనని ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి డా. యం. శ్రీనివాసరావు తెలిపారు. శనివారం చిత్తూరు నందు గల పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుల వారి కార్యాలయములో ప్రపంచ పశువైద్య దినోత్సవం కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి హాజరు కాగా జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. మహమ్మద్ అబ్దుల్ ఆరిఫ్ మరియు సహాయ సంచాలకులు డా. సి చంద్రశేఖర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ.. మానవాళికి ప్రత్యకంగానే ఉపయోగపడే పశువుల ఆరోగ్యానికి పశువైద్యులు, పశువైద్య శాస్త్రవేత్తలు అందిస్తున్న బహుళ సేవలను మననం చేసుకునేందుకు ప్రతి ఏటా ఏప్రిల్ నెలలో చివరి శనివారాన్ని జరుపుతున్నారనన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశుసంవర్ధక శాఖలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన పలువురు విశ్రాంత ఉద్యోగులు మరియు అధికారులు హాజరై తాము సిబ్బందిగా ఉన్నప్పుడు విధి నిర్వహణలో తమ అనుభవాలను, తమ పాత జ్ఞాపకాలను ప్రస్తుత సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బందితో పాటు పదవీ విరమణ పొందిన విశ్రాంత చిత్తూరు సంయుక్త సంచాలకులు డా. యం. ప్రభాకర్, సి.డి.వో డా. వై. ఉపేంద్ర వర్మ, ఎ.డి.డి.యల్ డా. జి. పద్మావతి, పశుపోషకులు డా. మదుసూదన రెడ్డి, పలువురు పశు పోషకులు, బాలాజీ హేచరీస్ నిర్వాహకులు ప్రణీత్ కుమార్, నెక్ సంస్థ విశ్రాంత చైర్మన్ రమేష్ బాబు, నెక్ సంస్థ ప్రస్తుత చైర్మన్ బి. శ్రీనివాసులు నాయుడు, వెటర్నరీ ఫార్మా రంగానికి ప్రతినిధులుగా డా. రాంప్రసాద్, యంఎస్డీ అనిమల్ హెల్త్ తరపున, విర్భాక్ అనిమల్ హెల్త్ తరపున యం.తిరుపతి రెడ్డి, ఇన్టాస్ ఫెర్టీ లైఫ్ డివిజన్ తరపున యం. ఒబయ్య, డాక్టర్స్ పెట్ ఫార్మా లైఫ్ సైన్సెస్ నెల్లూరు వారి తరపున రెడ్డి బాబు, శ్రీ పద్మజ లెబోరేటరిస్ విజయవాడ వారి తరపున డా. కె. దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ మిషన్ చే 28 నుంచి సంస్కార శిబిరం- 2025

**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్‌న్యూస్:** రామకృష్ణ మిషన్ ఆశ్రమం వారిచే ఈనెల 28 నుంచి మే నెల 18వ తేదీ వరకు 'సంస్కార శిబిరం- 202 5' పేరుతో వేసవి తరగతులను నిర్వహిస్తున్నట్లు రామకృష్ణ మిషన్ ఆశ్రమం కార్యదర్శి స్వామి సుకృతానంద మహరాజ్ తెలిపారు. ఈ 'సంస్కార శిబిరం' 5 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి రోజు ఉదయం 8.15గంటల నుంచి 12.15గంటల వరకు తరగతులు ఉంటాయని,ప్రతి రోజూ అల్పాహారం (బ్రేక్ ఫాస్ట్) అందజేయబడుతుందని, దీనికి గాను ఒకొక్కరికి రూ.1,200/- గా నిర్ణయించినట్లు తెలిపారు.ఈ శిబిరంలో పాల్గొనే విద్యార్థులు పూర్తి తెల్లటి దుస్తులు ధరించాలని అన్నారు. సంస్కార శిబిరంలో కోర్సులు 1. యోగాసనాలు,2.ఆర్ట్స్,క్రాఫ్ట్స్, డ్రాయింగ్, 3.భజనలు, 4.సంస్కృత శ్లోకాలు,5.శ్రీమద్ భగవద్గీత, 6.గార్లెండ్ మేకింగ్ మెథడ్స్,7.భారత/సనాతన సంస్కృతి,8.సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్,9. కర్రసాము,ఆర్చరీ,10.పర్సనాలిటీ డెవెలప్మెంట్ (స్వామి వివేకానంద మార్గం)లను విద్యార్థులకు బోధించనున్నట్లు తెలిపారు. మే నెల11తేఎవ విద్యార్థి వ్రతం బాల బాలికలచే చేయిస్తారు. ప్రవేశం పరిమితంగానే ఉంటాయని,దీంతో ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికపై అడ్మిషన్లు ఉంటాయని చెప్పారు.ఈనెల 28వ తేదీన ఉదయం 10గంటలకు ప్రారంభోత్సవం కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమంలో రెడ్ సాండర్స్ టాస్క్ ఫోర్సు డీఎస్పీ శ్రీ జీ. బాలిరెడ్డి,భారతీయ విద్యాభవన్ వారి శ్రీ వెంకటేశ్వర విద్యాలయం డైరెక్టర్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ రాజు పాల్గొంటారని తెలిపారు. ఇతర వివరాలకు 9493107001/ 6360150945 నెంబర్ల ద్వారా తెలుసుకోవచ్చునని వివరించారు.




## భారత్ స్కాట్స్ అండ్ పెట్రోల్ లీడర్స్ శిక్షణ శిబిరం

**కెవిబి పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏపీ మోడల్ హై స్కూల్ నందు స్కౌట్స్ అండ్ గైడ్స్ శిబిరం జరుగుతుందని ఎంఈఓ లక్ష్మీపతి శనివారం మోడల్ స్కూల్లో ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి జిల్లా భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ పెట్రోల్ లీడర్ శిక్షణ శిబిరం మండలంలో ఏపీ మోడల్ స్కూల్ కేజీబీవీ పాఠశాలలో ప్రారంభించడం జరిగినది ముఖ్యఅతిథిగా, ఏపీ మోడల్ స్కూల్ బాలికల నోడల్ ఆఫీసర్ ఏ ఎం ఓ శివశంకర్, ప్రిన్సిపల్. అధ్యక్షతన, ఎంఈఓ 1 లక్ష్మీపతి ఎంఈఓ 2. రవికుమార్ తిరుపతి జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ జి. విజయ్ కుమార్ మాట్లాడుతూ కేజీవీబీ మోడల్ స్కూల్ నందు ఈనెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరిగే పెట్రోల్ లీడర్శి శే క్షణ శిబిరం లో స్కిల్స్ డెవలప్మెంట్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడంను జరిగినది ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ చేరడం వల్ల వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని విద్యార్థులకు తెలియజేయడమైనది కస్తూరిబాయ్ ప్రిన్సిపాల్ మేడం గారు బాలికలకు నేటి పరిస్థితులకి చాలా అవసరమని ప్రతి ఒక్క అమ్మాయి స్కౌట్స్ అండ్ గైడ్స్ లోచేరాలని విద్యార్థులు లను. ఉద్దేశించి మాట్లాడడం జరిగినది ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ ప్రిన్సిపల్ పి మోహన్ రెడ్డి, కేజీబీవీ ప్రిన్సిపల్ సుకన్య , ఎంఇఓ లు. లక్ష్మీపతి , రవికుమార్, కోర్స్ డైరెక్టర్ జి. వెంకటేశ్వర్లు అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైసింగ్ కమిషనర్ యన్ కోటేశ్వరరావు తిరుపతి జిల్లా ఇన్చార్జ్ సెక్రెటరీ జి విజయ్ కుమార్, డిస్టిక్ ట్రైనింగ్ కమిషనర్ గైడ్, సి. సావిత్రి, డిస్టిక్ ఆర్గనైజర్ కమిషనర్ గైడ్ సతీ సావిత్రి, కోటర్ మాస్టర్ మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదం నశించాలి.. శాంతి వర్ధిల్లాలి



**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు కాశ్మీర్ పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్ర దాడిలో 26 మంది నిరాయుధ పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు, మరెందరో గాయపడ్డారు. ఈ హేయమైన చర్యను ఖండిస్తూ జనసేనపార్టీ ఆధ్వర్యంలో శనివారం అన్ని మతాలు వారితో కలిసి మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కుమార స్వామి తిప్ప వద్ద ప్రారంభమై, శ్రీకాళహస్తి నాలుగు మాడ వీధుల గుండా ర్యాలీగా పెళ్లి మండపం వద్ద ముగిసింది. అక్కడ పహల్గామ్ దాడిలో మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని ప్రత్యేక ప్రార్థననిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొట్టేసాయి మాట్లాడుతూ పహల్గామ్ దాడి మానవత్వంపై జరిగిన దాడి అని,అన్ని మతాలు ప్రజలు ఒక్కటిగా నిలబడి, ఈ హేయమైన చర్యను ఖండించడం భారతదేశ భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనం అని తెలియచేసారు. జనసేనపార్టీ తరపున బాధితుల కుటుంబాలకు అండగా ఉంటాము ఉగ్రవాదాన్ని అందరం ఏకమై ఎదుర్కొంటాము, అని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న మత పెద్దలు ఉగ్రవాదం మతం లేని శత్రువని, ఉగ్రవాదికి ఏ మతము ఉండదని, ఉన్మాదం తప్ప,శాంతి. సామ రస్యం కోసం అందరూ కలిసి ఉగ్రవాదాన్ని ఏదోర్కోవాలని పిలుపు నిచ్చారు. ఈ దాడి బాధ్యులను కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకో వాలని ర్యాలీలో డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు కుమార్, మహేష్, కాపునాడు అధ్యక్షులు గరికపాటి చంద్ర, తలాసి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, చిరంజీవి, రాఘవ, అరిగల వేణు గోపాల్, ప్రతాప్,డిల్లీ బాబు, లీలాధర్, సురేష్ బాబు, శేఖర్, దేవా, ముస్లిం మత పెద్దలు లాలూ,అబ్దుల్ కలాం, అన్వర్, ముయీద్, అన్వర్, ముత్తివల్లి, అబిద్, షాజహాన్. క్రిస్టియన్ మత పెద్దలు శ్రీకాళహస్తి పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాస్టర్ అమ్రోస్, సెక్రటరీ పాస్టర్ రవి డానియల్ ,పాస్టర్ సుందర్ రాజు,పాస్టర్ జీవమణి, పాస్టర్ జోసెఫ్ కొండయ్య, పాస్టర్ రఫాయల్, పాస్టర్ రాజేంద్రప్రసాద్, పాస్టర్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కిశోర బాలికల భద్రతే దేశ భద్రత

**- జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి. వెంకటేశ్వరి**




**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కిశోర బాలికల భద్రతే దేశ భద్రత అని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి. వెంకటేశ్వరి అన్నారు. స్థానిక కలెక్టరేటు లోని డి.ఆర్.డి.ఏ. సమావేశ మందిరంలో శనివారం జిల్లా స్థాయిలో కిశోరవికాసం- సమ్మర్ స్పెషల్ కార్యాచరణపై మండల స్థాయి నుండి వివిధ శాఖల నుండి హాజరైన నోడల్ ఆఫీసర్లకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి డి. వెంకటేశ్వరి హాజరయ్యారు. రిసోర్స్ పర్సన్స్ గా జిల్లా బాలల పరిరక్షణ అధికారి డాక్టర్ దాసరి సుబ్రహ్మణ్యం, ఐరాల ఎంపిడిఓ ధనలక్ష్మి, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారిణి ఇంద్రాణి, ఆర్.బి.ఎస్.కె. జిల్లా కో-ఆర్డినేటర్ డా. గిరి, టెక్నికల్ ఎక్స్పర్ట్ వెంకటరమణ, ఐరాల సిడిపిఓ నిర్మల, డిఆర్డిఏ జ్యోతి, మహిళా పోలీసు రేవతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిడి వెంకటేశ్వరి మాట్లాడుతూ, కిశోర బాలికల సాధికారతలో భాగంగా వేసవి సెలవుల యందు రాష్ట్ర ప్రభుత్వంచే రూపొందించబడిన ప్రత్యేక క్యాలెండర్ విడుదల చేస్తూ గ్రామాలలో వారికోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేయడానికి ఈ రోజు మండల స్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అలాగే బాల్య వివాహాలను నివారించడానికి అన్ని శాఖలు కలిసి సమన్వయంతో పని చేయాలని, కిశోర బాలికల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడదామని పిలుపునిచ్చారు. అంతేగాక కిశోరి వికాసం కార్యక్రమం బాలికల సాధికారతకు, వారి జీవితాలను మెరుగుపరచడానికి ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందదని తెలిపారు. నేటి సమా జంలో తల్లిదండ్రులకు బాలికల భద్రత రోజురోజుకీ సవాలుగా మారుతోందని, కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిని చైతన్యవంతులు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలిపారు. నేడు చాలా వరకు అన్నీ పోటీ పరీక్షలలో బాలికలదే పైచేయిగా ఉన్నప్పటికీ, ఎంతో మంది కిశోర బాలికలు తమ కళలను నెరవేర్చుకోక ముందే బాల్య వివాహాలకు బలైపోతున్నారని, మరి కొంతమంది బాల కార్మికులుగా మారిపోతున్నారని చెప్పారు. మరొక వైపు బాలికలు ఇంటా బయట, తెలిసిన వ్యక్తుల ద్వారా లైంగిక వేదింపులకు గురై చెప్పుకోలేక తమలో తామే కుమిలిపోతున్నారన్నారు. మరి కొంత మంది తెలియని తనంతో ప్రేమ పేరిట ప్రలోభాలకు గురై, నమ్మి మోసపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. కిశోరి వికాసం లాంటి మహత్తర కార్యక్రమాన్ని అన్నీ శాఖల బాధ్యతగా తీసుకుని మన రేపటి పౌరులైన కిశోరి బాలికలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ అన్నారు. ముఖ్యంగా కిశోర బాలికలను తమను తామే రక్షించుకునే విధంగా తయారు చేయడమే ఈ కార్య క్రమం యొక్క ప్రధాన లక్ష్యమని వివరించారు. ఐరాల ఎంపిడిఓ. ధనలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల వారి మానసిక పరిస్థిత సరిగ్గా ఉండక పోవడం, మానసిక ఒత్తిడికి గురికావడం లాంటి కారణాల చేత ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్స్ పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా కిశోరి వికాసం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు, ఈ కార్యక్రమాన్ని గ్రామ, వార్డు స్థాయిలో అమలు చేయడంలో వివిధ శాఖల పాత్ర గురించి, ముఖ్యంగా సమ్మర్ స్పెషల్ ప్రోగ్రామ్ మే నెల 2 వ తేదీ నుండి జూన్ 10 వ తేదీ వరకు నిర్వహించవలసిన ప్రణాళిక గురించి, కిశోర బాలికలతో చర్చించవలసిన అంశాల గురించి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి నుండి పలు మండల విద్యాధికారులు, కమ్యూనిటి హెల్త్ అధికారులు, ఏపిఎంలు, ఐసిడిఎస్ సూపర్వైసర్లు, మహిళా పోలీసులు, మహిళా శిశు సంక్షేమ అధికారులు హాజరయ్యారు.

## గంగమ్మ భూదానానికి రూ.2.16 లక్షల విరాళం



**కుప్పం, మేజర్‌న్యూస్:** శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానం "భూదానం" కొరకు వి.కోటకు చెందిన మోహన్ రావు 2 లక్షల 16 వేల రూపాయలు విరాళంను తిరుపతి గంగమ్మ దేవస్థానం చైర్మన్ బి.యం.కె రవిచంద్రబాబుకు అందించారు. విరాళం అందించిన మోహన్ రావుకు ట్రస్ట్ బోర్డు సభ్యులు రసీదు అందించారు. ఈ సందర్భంగా ఆయనకి తిరుపతి గంగమ్మ భక్తాదులు, చైర్మన్ బి.ఎం.కె రవిచంద్రబాబు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు తరపున కృతజ్ఞతలు తెలియజేసారు. కుప్పం నియోజకవర్గంలోని ప్రజలు, అమ్మవారి భక్తులు సామాన్యులకు కూడా భూదానం చేసే అవకాశం కల్పించడం జరిగిందని భక్తులు అందరూ వారి వారి శక్తి కొద్దీ విరాళం అందించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని తిరుపతి గంగమ్మ దేవస్థానం చైర్మన్ బి.యం.కె రవిచంద్రబాబుకు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సిబిఎన్ వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, మాజీ ఎంపీటీసీ ఉమాపతి నాయుడు, కిరణ్ రాయల్, మండల తెలుగు యువత అధ్యక్షులు సుబ్బు, సతీష్ కుమార్, యశ్వంత్, మణి, సుధీర్, ట్రస్ట్ బోర్డు సభ్యులు నరేష్, జయరామ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఏడు గంగమ్మల ఆలయానికి బీరువా విరాళం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయం ఏడు గంగమ్మలు ఆలయానికి ముత్యాల కాంతమ్మ. గోపాలయ్య జ్ఞాపకార్థం సూరిశెట్టి గిరిజ బీరువాను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏడు గంగమ్మలు ఆలయానికి విరాళంగా అందజేశారు. ఆలయ అర్చకుల మణికంఠ చేతికి బీరువా తాళాలను దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజవర్గం మన్నార్ పోలూరు వాస్తవ్యులు సూరిశెట్టి గిరిజ దంపతులుకు తల్లి ఏడు గంగమ్మల చల్లని దీవెనలు వారికి వారి కుటుంబ సభ్యులకు ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.

## కార్వేటినగరం వైద్యాధికారిగా భాగ్యలక్ష్మి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారిగా డాక్టర్ భాగ్యలక్ష్మి ఎంబిబిఎస్ డిజిఓ శనివారం బాధ్యతలు స్వీకరించారు. సిబ్బంది ఆమెకు డాక్టర్లు పుష్పగుచ్చాన్ని అందించి ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాటకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ తమ యొక్క విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



దొరవారిసత్రం, మేజర్ న్యూస్ : ప్రభుత్వం అమలు చేస్తున్న, అనుసరిస్తున్న పోలీసు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ అజయ్ కుమార్ సూచించారు. ఆయన శుక్రవారం రాత్రి మండల పరిధిలోని కట్టువపల్లి గ్రామంలో ఎస్పీ, డీఎస్పీ ఆదేశాల మేరకు పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆ గ్రామంలో బస చేసి,గ్రామ ప్రజలతో మమేకమై పోలీసు చట్టాల గురించి క్షుణ్ణంగా వివరించారు. ప్రధానంగా సైబర్ నేరాలు అంటే ఏమిటి?రోడ్డు ప్రమాదాలు నుండి ఎలా కాపాడుకోవాలి,అత్యవసర ప్రమాద పరిస్థితిలో ఉపయోగపడే శక్తి యాప్ గురించి,స్మార్ట్ లాక్,వంటి అనేక చట్టాలపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా చిన్నపిల్లలకు చిట్టి పొట్టి స్టోరీ లున్న పుస్తకాలను కూడా ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఆ గ్రామ ప్రజలతోపాటు,యువకులు చిన్నారులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడికి నిరసనగా ర్యాలీ



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** జమ్మూకాశ్మీర్ లోని పెహల్గం ప్రాంతంలో మనదేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పర్యాటకులను మతాన్ని అడుగుతూ హిందువులు అయిన వారిని ఉగ్రవాదులు అతిదారుణంగా కాల్చి చంపినందుకు నిరసనగా నిన్న సత్యవేడులో టవర్ క్లాక్ కూడలి వద్ద బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు మానవ హారం రూపంలో శాంతియుతంగా నిరసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సత్యవేడు బాలాజీ, జనసేన అధ్యక్షులు రూపేష, టీడీపీ నాయకులు చికెన్ చిన్నా ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున మూడు పార్టీలకు చెందిన కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## రష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్

**కెవిబిపురం, మేజర్ న్యూస్:** మండలం కేంద్రమైన కేవీ బి పురం లోని జడ్పీ హైస్కూల్ నందు తిరుపతి రస్ హాస్పిటల్ వారిచే ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆరోగ్య వైద్య ఉచిత శిబిరం జరుగుతుందని తిరుపతి రష్ హాస్పిటల్ వైద్యాధికారులు తెలిపారు ఈ సందర్భంగా రకాల జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మం దులు పంపిణీ చేయడం జరుగుతుందని రస్ హాస్పిటల్ పేర్కొన్నారు ప్రభుత్వ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య సేవలు కూడా ఆపరేషన్లు తదితరులు కూడా నిర్వహిస్తారని, ఆ సౌకర్యం కూడా హాస్పిటల్ లో ఉన్నాయని కావున మండలంలోని ప్రజలందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రస్ హాస్పిటల్ వైద్యాధికారులు పేర్కొన్నారు.

## ఎస్‌డిహెచ్ ఆర్‌లో చదువుతున్న 215 విద్యార్థులకు భారీగా ఉద్యోగ అవకాశాలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుపతి న్యూ బాలాజీ కాలనీలోని శ్రీదేవపట్ల హరినాథ్ రెడ్డి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ( ఎస్ డి హెచ్ ఆర్) 215 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు విద్యాసంస్థల చైర్మన్ డివిఎస్ చక్రవర్తి రెడ్డి తెలిపారు. శనివారం ఎస్ డి హెచ్ ఆర్ విద్యాసంస్థల ప్రాంగణంలో కాంగ్నిజెంట్ ఆల్ సెట్ బిజినెస్ సొల్యూషన్స్, ఒమేగా హెల్త్, ఏజీఎస్ హెల్త్, నో బ్రోకర్ సంస్థలు జాబ్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ జాబ్ సెలక్షన్ తమ కళాశాలలో వివిధ గ్రూపులలో విద్యను అభ్యసిస్తున్న 215 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ ఉష తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు కోర్సు పూర్తి అయిన వెంటనే ఉద్యోగాలలో జాయిన్ అవుతారని ప్రిన్సిపల్ ఏ ఉష తెలిపారు. బెంగళూరు చెన్నై హైదరాబాదులలో ఉద్యోగాలు చేసే అవకాశం లభించిందన్నారు. అలాగే ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఎస్ డి హెచ్ ఆర్ విద్యాసంస్థల చైర్మన్ చక్రవర్తి రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన ఉద్యమ అందించడంతోపాటు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ విద్యాసంస్థల లక్ష్యమని పేర్కొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**- కాలువలోకి దూసుకెళ్లిన ప్రైవేటు సంస్థకు చెందిన బస్సు**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నాగలాపురం మండలం వేమ్బాకం పంచాయతీ హెచ్ఎసీ కాలనీ సమీపంలో శనివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. శ్రీసిటీలోని ఓ కంపెనీ బస్సు రోడ్డు పక్కన ఉన్న కాలువలోకి దూసుకెళ్లి ప్రమాదానికి గురైంది. ప్రమాదం చోటు చేసుకున్న సమయంలో వాహనంలో 30 మంది ప్రయాణిస్తుండగా వాళ్లల్లో 10 మందికి స్వల్ప గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్ అరవింద్ అతివేగమే ప్రమాదానికి కారణమని ఎస్సై సునీల్ తెలిపారు. క్షతగాత్రులను చికిత్సకు 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన డీఎస్పీ




**నగరి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని టవర్ క్లాక్ సర్కిల్ నందు ఎక్కువ ఎండలు ఉన్నందున ప్రజలకు అందుబాటులోకి తాగునీరుని తెచ్చేందుకు ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన నగరి డి.ఎస్.పి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తాగినీటి సమస్యను తగ్గించడంలో భాగంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం శుభ పరిమాణం అన్నారు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన నగరి ఆరో వార్డుకు చెందిన ఆర్కే రవి అభినందించారు. ప్రజలు రద్దీగా ఉన్న ప్రాంతంలో ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని అన్నారు. ప్రజలు ఎక్కువ ఉన్నచోట చలివేంద్రాలు ప్రారంభించాలని కోరారు. ఇలాంటి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల్ని చేసేవారికి అన్ని విధాలుగా సహకరిస్తామని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నగరి డి.ఎస్.పి నగిరి పట్టణ ఎస్ఐ, ఈ చలవేంద్రాన్ని ఏర్పాటు చేసిన రవి ,సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్యా, టిడిపి ఐదవ వార్డు నాయకులు సలీం ఆటో యూనియన్ నాయకులు గోపాలు హరి బుజ్జి ముఖ్యులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ ర్యాలీ, మానవహారం

**పాకాల, మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ, ఈ దుశ్చర్యలో మృతి చెందిన వారికి సంతాప సూచకంగా జనసేన పార్టీ చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో అధ్యక్షులు గురునాథ్ తలారి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు పాకాల ఆర్టీసీ బస్టాండ్ కూడలి నందు పార్టీ ఉగ్రవాదంకి వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన, మానవహారం నిర్వహించారు. జై భారత్, ఉగ్రవాదం నశించాలి, ఉగ్రవాదానికి భయపడం ఉగ్రవాదుల్ని బయాపెడుధం, మతం కన్నా మానవత్వం మిన్న అని నినదించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కార్యదర్శి యం. నాసిర్ , పాకాల మండల ప్రధాన కార్యదర్శులు రహ్మతుల్లా, గిరి ప్రసాద్, డిల్లీ ప్రసాద్ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా ఉన్న కేసులపై ఎస్పీ నేర సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)



సబ్ డివిజన్‌లలో నేల పదిహేను రోజులలో కేసులలో పురోగతి బాగుంది. హౌస్ బ్రేకింగ్ కేసుల రికవరీ చేయడం అలసత్వం వహించవద్దు.కేసు ప్రాదాన్యతను బట్టి ప్రత్యేక టీంలను ఎర్పాటు చేసుకుని కేసులను ఛేధించే విధంగా చర్యలు తీసుకొవాలి. కేసుల విషయంలో ఆలస్యం చెయ్యవద్దు. ఎన్ఫోర్స్మెంట్‌ను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రతి నెల మీమీ పని తీరు పెంచే విధంగా చోరవ చూపండి.

**యాక్సిడెంట్ జరుగుతున్న స్పాట్స్ గుర్తించాలి. యాక్సిడెంట్ నివారణ కు చర్యలు తీసుకోవాలి...** ఎదైన యాక్సిడెంట్ జరిగినప్పుడు ఎవరైనా చనిపోయిన, కాలు, చేయి కోల్పోయిన ఆలోటు ఎవ్వరూ తీర్చలేనిది ఆ కుటుంబంలో వారికి తీరని బాధ గాఉంటుంది.ఆ ప్రాణాన్ని మనం కాపాడే విధంగా ట్రాఫిక్ సిబ్బంది చర్యలు తీసుకోవాలి.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి.రద్దీగా ఉండే ప్రదేశాలలో అవసరం ఉన్న చోట్ల బారిగెట్లు పెట్టండి.జాతీయ రహదారులో రాత్రి సమయంలో స్టాప్ అండ్ వాష్ ప్రోగ్రామ్స్ చేయండి.వేసవికాలం సెలవులు కావడంతో తిరుమలకు భక్తుల రద్దీ పెరుగుతుంది. ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు జరగకుండా చేయాలని తిరుమల పోలీసు సిబ్బందిని ఆదేశించారు.చెక్ పోస్టులను వద్ద ఫోర్సులను పెంచి అందరూ అలర్ట్‌గా ఉండాలి. తిరుమలలో విజిబుల్ పోలిసింగ్ పెంచాలన్నారు.

**నాన్ బెయిల్ బుల్ వారెంట్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టండి...**

ప్రతి సబ్ డివిజన్‌లో ఉన్న డీఎస్పీలు నాన్ బెయిల్ బుల్ వారెంట్స్‌పై క్లియర్ చేసుకునేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వీటి పై ప్రత్యేక టీంలను కూడా ఏర్పాటు చేసుకొవాలని అదేశించారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో వున్నా నాన్ బెయిల్ వారంట్స్ క్లియర్ చేయాలన్నారు. పిర్యాదుల పట్ల మీరు బాగా స్పందిస్తున్నారు. కొంతమంది స్పందన అరకొరగా ఉంది.. వాళ్ళు కూడా పద్దతి మార్చుకొవాలి.జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఓపెన్ బూసింగ్, పిల్ల నిద్ర, బహిరంగ ప్రదేశాలలో పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజల నుండి ఎలాంటి స్పందన వస్తుందని అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని సిబ్బంది ఎస్పి కి చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు జే.వెంకట్రావు పరిపాలన, నాగభూషణరావు క్రైమ్స్, ఐ.రామకృష్ణ తిరుమల, జిల్లాలో డిఎస్పీలు సిఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# మత్సకారులకు 7 కోట్లుకు పైగా చేయూత

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజిక వర్గం ఫరిధిలోని పులికాట్ జాలర్లుకు 60 రోజులు పాటు చేపల వేట నిషేదం సమయం లో వారి జీవనోపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి అందిస్తాను అన్న 20 వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని శనివారం తిరుపతి జిల్లాకలెక్టరు కార్యాలయంలో అందించడం జరిగింది. తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట, చిల్లకూరు, కోట, వాకాడు, తడ మండలంలోని 3947 మంది మత్య్ కారులకు లబ్ధి చేకూరే విధంగా 7 కోట్ల 89 లక్షల 40 వేలరూపాయిల చెక్‌ను జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, సూళ్లూరుపేట ఎమ్మో ల్యే డాక్టర్ . ఎన్. విజయశ్రీ చేతుల మీదుగా మత్యకారులకు అందించడం జరిగింది. ఈ



సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ మా నాయకుడు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ లో భాగంగా మత్య్ కారులకు ఆర్థిక సహాయం చేసిన ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మన పళిని, శ్రీదర్, సుధాకర్, జయ పాల్, బచ్చున్ తదితరులు పాల్గొన్నారు.

# అడవి నుండి గజరాజులు గ్రామాల వైపు

(మొదటిపేజీ తరువాయి)

స్నానాలు చేసి తిరిగి అడవిలోకి వెళ్లిపోయాయి. అయితే గజరాజుల వల్ల ప్రాణ నష్టం జరగలేదు. అయితే కొబ్బరి పట్టు వేరుశనగ మామిడి, తదితర పంట రైతులు పూర్తిగా నష్టపోయారు. బాధిత రైతుల ఫిర్యాదు మేరకు ఫారెస్ట్ అధికారులు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకున్నారు. గజరాజులు రైతులకు చేసిన నష్టాన్ని గురించి బాధిత రైతుల దగ్గర నుంచి అడిగి తెలుసుకున్నారు. మరోసారి గజరాజుల వల్ల రైతులకు నష్టం జరగకుండా ఫారెస్ట్ ఉన్నతాధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. మొత్తం మీద వేసవి తాపాన్ని భరించలేక గజరాజులు అడవిలో నుండి గ్రామాల వైపు వస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఫారెస్ట్ అధికారులు గజరాజులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంతోపాటు వాటిని రైతుల పొలాల మీద వద్దకు రాకుండా కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతేకాకుండా గజరాజుల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం చేయాలని బాధిత రైతులు రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం అందిస్తారని మనమందరం ఆశిద్దాం.

### మే 11 నుండి 13వ తేదీ వరకు

# పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలు

### మే 6న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మే 11 నుండి 13వ తేదీ వరకు వార్షిక వసంతోత్స వాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఇందు కోసం మే 10వ తేదీ సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ నిర్వహిస్తారు. భక్తులు ఒక్కొక్కరు రూ.150 చెల్లించి వసంతోత్సవంలో పాల్గొన వచ్చు. ఉత్సవాల్లో భాగంగా మే 12వ తేదీ ఉదయం 9.45 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. వసంతోత్స వాలు జరిగే మూడు రోజులు మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించ నున్నారు. రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో అమ్మవారు విహరించి భక్తులను కటాక్షించను న్నారు.



మే 6న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం పద్మావతీ అమ్మవారి వార్షిక వసంతోత్సవాలను పురస్కరించుకుని మే 6వ తేదీ ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించ నున్నారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి ఉదయం 6 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేయనున్నారు. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. ఉదయం 9 గంటల నుండి భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతిస్తారు. ఈ ఉత్సవాల కారణంగా మే 6, మే 10 నుండి 13వ తేదీ వరకు కల్యాణోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

# దళితుల దాహార్తి తీర్చండి సారూ...

**పాకాల, మేజర్‌న్యూస్:**

తమ గ్రామంలో సుమారు 5 రోజులుగా నీళ్లు రావడంలేదని నీళ్లు సరఫరా చేసి తమ దాహార్తిని తీర్చి ప్రాణాలు కాపాడాలని మండలంలోని మనిపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దళితులు అధికారులను వేడుకుంటు న్నారు. మోటర్ కాలిపోయిందని రిపేరు చేసిన తర్వాత నీళు వదులుతామని పంచాయతీ కార్యదర్శి రూప నిర్లక్ష్యంగా సమాధానం చెబుతుండడంతో స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. స్థానికంగా ఉన్న అధికార పార్టీ చిల్లర నాయకులు చెక్కు చేతుల్లో కీలుబొమ్మగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శి విధులను సక్రమంగా నిర్వహించడం లేదని ప్రజలు వాపోతున్నారు. కనీసం నీళ్ల ట్యాంకర్లను పంపించైనా దాహార్తిని తీర్చాల్సిన పంచాయతీ కార్యదర్శి నాయకుల మాటలు విని ఐదు రోజులుగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు న్యాయమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి వ్యవహారం రాజకీయ ఒత్తుల కారణంగా నీటి ట్యాంకర్లను పంపించకుండా ఉన్నారా లేక వ్యక్తిగతంగా కుల వివక్షతో నీటిని సరఫరా చేయకుండా ఉన్నారా అన్నది తెలియాల్సి ఉంది. పంచాయతీలో పర్యటించడము అంతంత మాత్రంగానే ఉన్న పంచా యతీ కార్యదర్శి నీళ్ల వ్యవహారంలో ఇంతటి దారుణానికి ఒడిగట్టడం మహా పాపమని ప్రజలు తిట్టిపోస్తున్నారు. దళితుల పైన ఇంత చిన్నచూపు తగదని ఐదు రోజులు గడుస్తున్నా సుమారు 80 ఇండ్లకు ఒక చుక్క నీరు రాకపోయినా ప్రజలు అనుభవిస్తున్న కష్టాలు అధికారులకు తెలియకపోవడం విశేషం. రాజకీయ నాయకుల అడుగులకు మడుగులోత్తే పంచాయతీ కార్యదర్శి తమకు అక్కరలేదని, దళితులను చిన్న చూపుగా చూసే పంచాయతీ కార్యదర్శులు ఇక్కడ నుంచి వెంటనే బదిలీ చేయాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## వైకాపా గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా అంకయ్య



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా బావులూరి అంకయ్య నియమితులయ్యారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆశీస్సులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ జాయింట్ సెక్రటరీగా శ్రీకాళహస్తి మండలం కాపు గున్నేరి గ్రామానికి చెందిన బావులూరి అంకయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ జాయింట్ సెక్రటరీగా నాపై నమ్మకంతో ఈ పదవిలో నియమించినందుకు మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు.

## రాష్ట్ర స్థాయి సమావేశంలో శ్రీకాళహస్తి కాంగ్రెస్ నేతలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో శ్రీ కాళహస్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసిసి



అధ్యక్షులు మల్లికార్జున కర్గే ఆదేశాలు మేరకు పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి అధ్యక్షతన విజయవాడ 1 కన్వెన్షన్ సెంటర్ లో పిసిసి కార్యవర్గం జిల్లా అధ్యక్షులకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ పార్టీ యొక్క పునర్నిర్మాణంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని ప్రజలకు ఏవిధంగా చేరువ చేయాలి అని. నేడు భారతదేశంలో ప్రతిరోజు భారత రాజ్యాంగం కూని జరుగుతుందని నేడు అమిత్ షా రాజ్యాంగం నడుస్తోందని ప్రజలకు రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను తెలియజేసే. భారత రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమం కార్యక్రమంపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట నరసింహులు, నెల్లూరు జిల్లా ఇన్చార్జి గోపాల్ రెడ్డి, తిరుపతి సిటీ అధ్యక్షులు చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు రాజుల కండ్రిగ గ్రామం చెందిన నిత్యశ్రీ మొదటి పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు దిలీప్, హేమలత, రాస్ వృద్ధాశ్రమం నందు అన్నదానం పండ్లు స్వీట్ కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఎం. వినోద్, రూమా, గంగాధర్, జైపాల్, జయకొడి, చందాంబరం. సూపర్వైజర్ ప్రకాష్ వృద్దులు పాల్గొన్నారు.

## మేడే జయప్రదం చేయండి - ఏఐటీయూసీ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ డిస్కం లీడర్ జై మని మాట్లాడుతూ.. ప్రియమైన కార్మికులారా కార్మిక హక్కుల కోసం విద్యుత్ రంగ సంస్థలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మేడే స్ఫూర్తితో పోరాటాలకు సన్నద్ధం అవుదాం ప్రపంచ కార్మికులు దినం 2025 మేడే వాడవాడలో ఏఐటియుసి జండా ఎగరవేద్దాం పోరాటానికి కంకణం బదులవుదాం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడి విద్యుత్ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ. మనిషి శ్రమించే ప్రతి చోట జరుపుకునే విశ్వ వేడుక మేడే విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికులు అనేక సమస్యలు సవాళ్లు ఎదుర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సెక్రటరీ జలమాల గురవయ్య. శ్రీకాళహస్తి పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి. ఎన్ శ్రీధర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## విప్ డాక్టర్ వీఎం థామస్ సన్మానం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం అన్నూరు పంచాయతీ పరిధిలో ఉన్న అల్లాగుంట గ్రామంలో నియోజకవర్గంలో ఉన్న చర్చి పాస్టర్లు గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ ను సన్మానించారు. సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చర్చిల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం కార్యకర్త మునేంద్ర కుటుంబాన్ని పరామర్శించి బొజ్జల బృందమ్మ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు



మునీంద్ర బాబు ఇటీవల స్వర్గస్తులయ్యారు. సందర్భంగా మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధనకై పోరాటాలకు సిద్ధం కండి




**నగరి, మేజర్ న్యూస్:** మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం తమకు జరుగుతున్న అన్యాయాలపైన పోరాటాలకు సిద్ధం కావాలని ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పిలుపునిచ్చారు. నగరి సిపిఐ పార్టీ కార్యాలయంలో శనివారం 139వ మే డే కార్యక్రమాన్ని నగరి నియోజకవర్గంలో జయప్రదం చేయాలని కోరుతూ ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకులు రాజేంద్ర అధ్యక్షతన కార్మిక సంఘాల ముఖ్యమైన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే విప్లవస్ఫూర్తితో ప్రపంచ కార్మిక వర్గం, భారత కార్మిక వర్గం హక్కులు, సౌకర్యాలు, వేతనాల కోసం చేసిన అనేక పోరాటాల ఫలితంగానీ నేడు కార్మిక చట్టాలు అమలు అవుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ కార్మిక వర్గ సమస్యలు అనేకం అపరిష్కృతంగానే ఉన్నాయని వీటి పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రధానంగా కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాసి, బడా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మార్చిన కేంద్ర వైఖరి పై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే కనీస వేతనం నెలకు 26 వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను అమ్మడం ఆపాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం రంగాల కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, అసంఘటితరంగా కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ ఇతర చట్టబద్ధ హక్కులను పాలకులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీటి సాధనకు మే డే రోజున కార్మికులు కంకణ బద్దలు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి సతీష్ గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజేంద్రన్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు శేఖర్ బుజ్జి ఏరియా హాస్పిటల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు నగోమి శాంతి ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు హంస రాజేశ్వరి మహిళా సంఘం మండల కార్యదర్శి శ్యామల అలాగే ఏఐటీయూసీ మండల నాయకులు సాల్మన్ రాజేంద్రన్ సురేష్ యేసయ్య నాగరాజు తదతరులు పాల్గొన్నారు.

## మే డే" స్ఫూర్తితో.. కార్మిక హక్కుల సాధనకై పోరాటాలకు సిద్ధం కండి




**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్:** "మే డే" స్ఫూర్తితో కార్మిక వర్గం తమకు జరుగుతున్న అన్యాయాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుపతి నగర కార్యదర్శి,పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.వెంకటరత్నం పిలుపునిచ్చారు.తిరుపతి నారాయణపురం లోని ఐఎఫ్టియు కార్యాలయంలో శనివారం 139వ మే డే గోడపత్రికలను సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుపతి నగర కార్యదర్శి పి.వెంకటరత్నం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే విప్లవస్ఫూర్తితో ప్రపంచ కార్మిక వర్గం, భారత కార్మిక వర్గం హక్కులు, సౌకర్యాలు,వేతనాల కోసం చేసిన అనేక పోరాటాల ఫలితంగానీ నేడు కార్మిక చట్టాలు అమలు అవుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ కార్మిక వర్గ సమస్యలు అనేకం అపరిష్కృతంగానే ఉన్నాయని వీటి పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.ప్రధానంగా కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాసి, బడా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మార్చిన కేంద్ర వైఖరి పై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే కనీస వేతనం నెలకు 26 వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను అమ్మడం ఆపాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం రంగాల కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, అసంఘటితరంగా కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ ఇతర చట్టబద్ధ హక్కులను పాలకులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీటి సాధనకు మే డే రోజున కార్మికులు కంకణ బద్దలు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు తిరుపతి కన్వీనర్ ఇ.లోకేష్, పిఒడబ్ల్యు తిరుపతి జిల్లా కన్వీనర్ అరుణ, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు పి. రాణి, ఎ.నందిని, వి.జ్యోతి, పి.లక్ష్మీ కళ, పి.నిర్మల, స్వప్న, లక్ష్మీ, సుబ్రమణ్యం, ఎ.మోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ఆదర్శంగా నిలిచిన ఆదర్శ పాఠశాల

**పదిలో 586 మార్కులతో రిషిత మండలం ఫస్ట్**

**ఫలితాల్లో బోల్తా పడ్డ రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాల!**




రొంపిచెర్ల– మేజర్ న్యూస్: రొంపిచెర్ల ఆదర్శ పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. దీనికి కారణం ప్రిన్సిపాల్ డాక్టర్ సరళ. ఎక్కడ పని చేసిన 100 శాతం ఫలితాలు సాధించడం ఆమె ప్రత్యేకత. ఉమ్మడి చిత్తూరు జిల్లా కంభం వారి పల్లె ఆదర్శ పాఠశాల నుంచి రొంపిచెర్ల ఆదర్శ పాఠశాలకు 2018 వ సంవత్సరంలో బదిలీపై వచ్చారు. ఇక్కడ అదే సంవత్సరం ఆదర్శ పాఠశాలను ప్రారంభించారు. ఆదర్శ పాఠశాలకు తరగతి గదులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బొమ్మయ్యగారి పల్లె ఉన్నత పాఠశాలలో చాలీచాలని తరగతి గదులలో విద్యాబోధన చేపట్టారు. ఆదర్శ పాఠశాలకు స్వంత భవనాల కోసం అప్పటి మంత్రి, ప్రస్తుత పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన రొంపిచెర్ల క్రాస్ రోడ్డుకు సమీపంలో స్థలాన్ని కేటాయించి ప్రభుత్వం నుంచి రూ.3 కోట్ల నిధులను మంజూరు చేయించారు. దీంతో అప్పట్లో అధికారులు టెండర్లు నిర్వహించి హాస్టల్ భవనాలను నిర్మించారు. ఇప్పుడు హాస్టల్ భవనంలోనే తరగతి గదులను నిర్వహిస్తున్నారు. తరగతి గదులకు కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఆ పనులు కూడా ప్రారంభం అయ్యాయి. విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేకపోయినా పాఠశాల అభివృద్ధి లో, విద్యార్థుల







ఫలితాల్లో మాత్రం వెనక్కి తిరిగి చూడలేదు. చాలీచాలని సౌకర్యాలతో, ప్రిన్సిపాల్ డాక్టర్ సరళ, ఉపాధ్యాయుల ప్రత్యేక చొరవతో చిత్తూరు జిల్లాలో రొంపిచెర్ల ఆదర్శ పాఠశాల ఆదర్శంగా నిలిచింది.

**– పదిలో బోల్తా పడ్డ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు**

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రొంపిచెర్ల బాలురు ఉన్నత పాఠశాల విద్యార్థులు బోల్తా పడ్డారు. 54 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 19 మంది మాత్రమే పాస్ అయ్యారు. 35 మంది విద్యార్థులు ఫెయిల్ కావడం జరిగింది. ఫలితాలలో రొంపిచెర్ల మండలంలోని పాఠశాలలలో చివరి స్థానంలో బాలురు ఉన్నత పాఠశాల నిలిచింది. మొదటి స్థానంలో ఆదర్శ పాఠశాల, రెండవ స్థానంలో కేజీబీవి పాఠశాల నిలిచాయి.

